## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# నిరంతర వార్తా ప్రవాహం జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:353 | ఆదివారం ,జూలై 27, 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# అత్యంత విశ్వసనీయ నేతగా మోదీ..

## మార్నింగ్ కన్సల్ట్‌లో అత్యధిక రేటింగ్




»2021 సెప్టెంబరులో నిర్వహించిన సర్వేలో 70% మద్దతు పొందారు.

»2022లో 71% ఆమోదంతో మొదటి స్థానంలో నిలిచారు.

»2022లో ఏప్రిల్, సెప్టెంబర్, డిసెంబర్ నెలల్లో నిర్వహించిన సర్వేల్లో 76% మద్దతు లభించింది.

»2024 ఫిబ్రవరిలో 78% ఆమోదంతో మరోసారి అగ్రస్థానానికి చేరుకున్నారు.

»ఈ ఏడాది జులై 4-10 మధ్య నిర్వహించిన సర్వేలో 75% మద్దతుతో మొదటి స్థానంలో నిలిచారు.

»ఈ సర్వేలో దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే-మ్యూంగ్ 57%తో రెండో స్థానంలో, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 44%తో ఎనిమిదో స్థానంలో నిలిచారు.

వివరాలు 2 లో..



# జైపాల్ రెడ్డి లేకుంటే తెలంగాణ వచ్చేది కాదు

## ఆయన సహకారం ఎప్పటికీ మరువలేం

హైదరాబాద్: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో దివంగత నేత జైపాల్ రెడ్డి పాత్ర ఎన్నటికీ మరువలేనిదని, ఆయన సహకారం లేకుంటే ప్రృతేక రాష్ట్రం వచ్చేది కాదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆయన సమయస్ఫూర్తి ఎంతో పనికొచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జైపాల్ రెడ్డి ఎంతో చొరవ చూపారని సోనియా గాంధీ కూడా ఓసారి చెప్పారని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. శనివారం (జూలై 26) హైదరాబాద్‌లో క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ, ICFAI నిర్వహించిన ఎస్. జైపాల్ రెడ్డి స్మారక అవార్డు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.

మిగతాది 2లో

# చట్టసభలకు వివిధ కమిటీలను ఏర్పాటు చేసిన ఏపీ ప్రభుత్వం



అమరావతి: ఏపీలో చట్టసభలకు సంబంధించి వివిధ కమిటీలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఒక్కో కమిటీలో 10 నుంచి 12 మంది సభ్యుల్ని నియమిస్తూ శాసన మండలి సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్న కుమార్ ప్రకటన విడుదల చేశారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన సదుపాయాలు, వన్యప్రాణులు-పర్యావరణ పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేసింది. బీదా రవిచంద్రయాదవ్ అధ్యక్షతన బీసీ సంక్షేమ కమిటీ, వర్ల కుమార్ రాజా అధ్యక్షతన ఎస్సీ సంక్షేమ కమిటీ, మిర్యాల శిరీషదేవి అధ్యక్షతన ఎస్టీ సంక్షేమ కమిటీ, నజీర్ అహ్మద్ అధ్యక్షతన మైనార్టీ సంక్షేమ కమిటీ, గౌరు చరిత అధ్యక్షతన మహిళ, శిశు, వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ కమిటీ, తోట త్రిమూర్తులు అధ్యక్షతన సబార్డినేట్ లెజిస్టేషన్ కమిటీ, పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి అధ్యక్షతన గ్రంథాలయ కమిటీలను ఏర్పాటు చేసింది.




# సంపాదకీయం

## ధన్‌ఖడ్ ఉత్థాన పతనాలు



జూలై 10, 2025న జగదీప్ ధన్‌ఖడ్ చాలా సంతోషంగా ప్రకటించారు: 'సరైన సమయం-ఆగస్టు 2027- లో నేను పదవీ విరమణ చేస్తాను'. 'దైవిక జోక్యానికి లోబడి' అని కూడా ఆయన అన్నారు. ధన్‌ఖడ్ భారత ఉపరాష్ట్రపతి. ఆ రాజ్యాంగ పదవి రీత్యా ఆయన రాజ్యసభకు చైర్మన్. జూలై 21న ఆయన ఆకస్మికంగా తన పదవికి రాజీనామా చేశారు. పర్యవసానంగా రాజ్యసభ చైర్మన్ బాధ్యతల నుంచి కూడా నిష్క్రమించారు. జూలై 10, జూలై 21 మధ్య సంభవించింది జీవితాన్ని వివరించ వీలులేని విషయంగా చేసేదే సుమా! జూలై 21న పార్లమెంటు ఉభయ సభలు సాధారణంగా ప్రారంభమయ్యాయి. అంతకు ముందు రోజు ప్రభుత్వం ఆనవాయితీ ప్రకారం ఉభయ సభలలోని సమస్త పార్టీల నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేసింది. సరే, అన్ని అంశాల పైన చర్చలకు, ప్రవేశపెట్టిన బిల్లులు ఆమోదం పొందేందుకు సహకరించాలని అధికారపక్షం వారు కోరడం, ప్రతిపక్షాల నేతలు సంపూర్ణంగా సహకరిస్తామని చెప్పడం జరిగింది. విచారకరమైన విషయమేమిటంటే ఒక తక్షణ ప్రాధాన్యమున్న అంశంపై సభ ఎప్పుడు, ఎలా చర్చించాలి అన్న విషయమై ప్రభుత్వ, ప్రతిపక్షాల మధ్య ప్రస్తుతం ఏకాభిప్రాయం లేదు. రాజ్యసభలో ప్రతిపక్షం సామాన్యంగా నిబంధన 267 కింద చర్చ జరగాలని పట్టుబడుతుంది. సభా కార్యక్రమాల జాబితాలోని అంశాలను వాయిదా వేసేందుకు ఉపకరించే ప్రత్యేక సాధనమే నిబంధన 267. సంబంధిత తీర్మానాన్ని 'వాయిదా తీర్మానం'గా పేర్కొంటారు. నిబంధన 267 కింద చర్చను కోరడం చెడ్డ విషయమేమీ కాదు. అయితే ఇది ప్రభుత్వాన్ని 'అభిశంసించడం'గా ఎన్డీఏ సర్కార్ పరిగణిస్తోంది (బహుశా, గతంలో కొన్ని ప్రభుత్వాలు కూడా ఇదే వైఖరి తీసుకుని ఉంటాయి). గత 11 సంవత్సరాలలో నిబంధన 267 కింద చర్చకు అధికారపక్షం చివరిసారి అంగీకరించింది నవంబర్ 2016లో 'పెద్ద నోట్ల రద్దు'పై కావడం గమనార్హం. ధన్‌ఖడ్ రాజ్యసభ చైర్మన్ అయిన తరువాత నిబంధన 267 కింద ఎప్పుడూ ఎలాంటి చర్చను అనుమతించలేదు.

ఈ జూలై 21న కూడా భిన్నంగా ఏమీ జరగలేదు బీజేపీ సభ్యుడు ఒకరు నిబంధన 167 కింద పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై చర్చించేందుకు నోటీస్ ఇచ్చారు. పలువురు ప్రతిపక్ష సభ్యులు అదే అంశంపై చర్చకు నిబంధన 267 కింద నోటీసులు ఇచ్చారు. బీజేపీ సభ్యుడి నోటీస్‌ను సభాధ్యక్షుడు స్వీకరించారు. ప్రతిపక్ష సభ్యుల నోటీసులను తిరస్కరించారు. అవి నిర్దేశిత విధానానికి అనుగుణంగా లేవని ఎప్పుడూ చెప్పే కారణాన్నే చెప్పారు. సభలో సహజంగానే గందరగోళం ఏర్పడింది. రాజ్యసభ చైర్మన్ సభా కార్యక్రమాల సలహా సంఘం (బీఏసీ) సమావేశాన్ని మధ్యాహ్నం 12.30 గంటలకు నిర్వహించారు. ప్రభుత్వ ప్రతినిధులుగా జేపీ నడ్డా, కిరణ్ రిజిజు హాజరయ్యారు. కొంతసేపు చర్చ జరిగిన తరువాత ఆ సమావేశాన్ని సాయంత్రం 4.30 గంటలకు వాయిదా వేశారు. బీఏసీ మళ్లీ సమావేశమైనప్పుడు కేబినెట్ మంత్రులు ఇరువురూ హాజరు కాలేదు. చైర్మన్ ఆ సమావేశాన్ని మళ్లీ వాయిదా వేశారు. ఆ రాత్రి 9.35 గంటలకు ధన్‌ఖడ్ 'వైద్యుల సలహా' మేరకు ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు. ఏ పార్టీ కానీ, ఏ ఎంపీ కానీ రాజీనామాను ఉపసంహరించుకోవాలని ధన్‌ఖడ్‌ను కోరలేదు. జూలై 22న డిప్యూటీ చైర్మన్ 'ఉపరాష్ట్రపతి పదవి ఖాళీ అయింది' అని క్లుప్తంగా ప్రకటించారు. ధన్‌ఖడ్‌కు గుడ్‌బై చెప్పేందుకు అధికార పక్షం నిర్ణయించుకున్నదని స్పష్టమయింది. ఆయనకు వీడ్కోలు ఇవ్వడానికి కూడా ప్రభుత్వం సుముఖంగా లేదు.

ధన్‌ఖడ్‌కు ఎన్డీఏ ప్రభుత్వం చాలా రుణపడి ఉన్నదని చెప్పక తప్పదు. ప్రతిపక్షాలను అదుపులో ఉంచడంలో ఆయన అద్వితీయంగా వ్యవహరించారు. 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' విషయమై ఆరెస్సెస్ / బీజేపీ వైఖరిని ఆయన పూర్తిగా సమర్థించారు. రాజ్యాంగ మున్నుడిలోని 'సెక్యులర్', 'సోషలిస్ట్ ' అనే పదాలను తొలగించాల్సిందేనని కూడా ధన్‌ఖడ్ డిమాండ్ చేశారు. కేశవానంద భారతి కేసులో మౌలిక నిర్మాణం సిద్ధాంతాన్ని సుప్రీంకోర్టు ప్రతిపాదించడాన్ని ఆయన విమర్శించారు. పార్లమెంటు ఆమోదించిన చట్టాలపై న్యాయసమీక్ష సిద్ధాంతాన్ని ధన్‌ఖడ్ ప్రశ్నించారు. సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులను నియమించే హక్కు ప్రభుత్వానికి ఉందని ఆయన సమర్థించారు. ఈ నియామకాలలో న్యాయవ్యవస్థ నిర్ణయాలకు ప్రాధాన్యముందన్న ప్రతిపాదనను ధన్‌ఖడ్ కొట్టివేశారు. చట్టసభలు ఆమోదించిన బిల్లులను మూడు నెలలలోగా ఆమోదించాలని అధికరణ 142 కింద గవర్నర్లు, రాష్ట్రపతిని సుప్రీంకోర్టు ఆదేశించడం సరికాదని ఆయన గర్హించారు. అధికరణ 105కు విరుద్ధంగా సభ్యులు తమ ప్రసంగాలలో ఉటంకించే సమాచారం, గణాంకాలను ధ్రువీకరించాలని ఆదేశించారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌ను ఘనంగా ప్రస్తుతించారు. వివిధ అంశాలపై ఆయన వైఖరులు కరడుగట్టిన మితవాదుల అభిప్రాయాలకు అనుగుణంగా ఉండేవి. సహజంగానే అవి బీజేపీకి సంతృప్తి కలిగించే విధంగా ఉండేవి.ధన్‌ఖడ్ తన రాజకీయ జీవితంలో జనతాదళ్, చంద్రశేఖర్ ఆధ్వర్యంలోని సమాజ్‌వాది జనతా పార్టీ, కాంగ్రెస్, బీజేపీలలో ఉన్నారు. పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా ధన్‌ఖడ్ నియమితుడవడంతో ఆయన రాజకీయ జీవితం పునరుత్థానమయింది. గవర్నర్‌గా ఆయన వ్యవహరించిన తీరు, మమతా బెనర్జీ ప్రభుత్వంతో కలహించడం ఆయన బీజేపీ అనుకూల వైఖరిని స్పష్టం చేశాయి. గవర్నర్ పదవి గౌరవాన్ని ఆయన ఏ విధంగానూ పెంపొందించలేదు. అయినప్పటికీ ఉపరాష్ట్రపతిగా ధన్‌ఖడ్‌కు పదోన్నతి లభించడం అందరినీ ఆశ్చర్యపరిచింది. రాజ్యసభ కార్యక్రమాలను ఆయన నిర్వహించిన తీరుకు విసిగిపోయిన ప్రతిపక్షాలు ఆయనపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించాయి. అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కోవలసిన మొదటి రాజ్యసభ చైర్మన్ ధన్‌ఖడే కావడం విశేషం.

ధన్‌ఖడ్, ఆరెస్సెస్ / బీజేపీ మధ్య సుహృద్భావ సంబంధాలు ఎందుకు విచ్ఛిన్నమయ్యాయి? జస్టిస్ యశ్వంత్ వర్మపై అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టాలనే ఆలోచన జూలై 15న కాంగ్రెస్ పార్లమెంటరీ వ్యూహ బృందం సమావేశంలో అంకురించింది. 63 మంది సభ్యులు సంబంధిత తీర్మానంపై సంతకాలు చేశారు. ఈ కారణంగా జూలై 21న ఆ తీర్మానాన్ని ఆమోదించడం ధన్‌ఖడ్‌కు తప్పనిసరి అయింది (అదే రోజున లోక్‌సభలో ప్రభుత్వం స్వయంగా అటువంటి తీర్మానాన్ని ప్రవేశపెట్టింది). ఈ తీర్మానం మూలంగా జస్టిస్ శేఖర్ యాదవ్ అభిశంసన తీర్మానంపై కూడా ధన్‌ఖడ్ నిర్ణయం తీసుకోవల్సి వచ్చింది. ఆయన గత ఏడు నెలలుగా ఈ అభిశంసన తీర్మానాన్ని స్వీకరించేందుకు ఆమోదించలేదు. ఈ రెండు అభిశంసన తీర్మానాలపై ధన్‌ఖడ్ నిర్ణయాలే ఆయన రాజీనామాకు దారితీశాయనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. నేను ఈ అభిప్రాయంతో విభేదిస్తున్నాను. ఆయన రాజీనామా వెనుక 'ప్రస్తుతానికి తెలియని కారణాలు' ఉన్నాయని నేను భావిస్తున్నాను. జీవితం ఒక రహస్యం, అది కొన్నిసార్లు అమర్యాదకరంగా ఉంటుంది.

# అత్యంత విశ్వసనీయ నేతగా మోదీ..

మొదటిపేజీ తరువాయి

ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని నరేంద్ర మోదీ నిలిచారు. మార్నింగ్ కన్సల్ట్ సంస్థ నిర్వహించిన గ్లోబల్ లీడర్ సర్వేలో ఇది వెల్లడైంది. ఈవిషయాన్ని తెలుపుతూ భాజపా నేత అమిత్ మాలవీయ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. భారతీయులతో పాటు ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది విశ్వసించే నాయకుడిగా ప్రధాని మోదీ అగ్రస్థానంలో నిలిచారని మాలవీయ పేర్కొన్నారు. భారత్ సురక్షితమైన చేతుల్లోనే ఉందన్నారు.

ఏడాది జులై 4-10 మధ్య మార్నింగ్ కన్సల్ట్ ఈ సర్వే నిర్వహించింది. అందులో ప్రపంచంలో అత్యంత విశ్వసనీయత కలిగిన నాయకుడిగా 75శాతం మద్దతుతో మోదీ మొదటిస్థానంలో నిలిచారు. 57శాతంతో దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే-మ్యుంగ్ రెండో స్థానంలో ఉన్నారు. అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలి, కెనడా ప్రధాని మార్క్‌కార్నీ తదితరులు ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఇక, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 44శాతంతో ఎనిమిదో స్థానంలో నిలిచారు.

ప్రపంచవ్యాప్తంగా ప్రజాదరణ కలిగిన నేతగా మోదీ పలుమార్లు తొలిస్థానంలో నిలిచారు. 2021 సెప్టెంబరులో మార్నింగ్ కన్సల్ట్ నిర్వహించిన సర్వేలో ప్రధానికి 70శాతం మద్దతు లభించింది. 2022 ప్రారంభంలో 71 శాతంతో అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడిగా ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉన్నారు. ఆ తర్వాత ఏప్రిల్, సెప్టెంబర్, డిసెంబర్‌లలో నిర్వహించిన సర్వేల్లో 76శాతం మద్దతు దొరికింది. 2024 ఫిబ్రవరిలో 78శాతంతో మరోసారి అగ్రస్థానానికి చేరుకొన్నారు.

## ఉపాధ్యాయుల పదోన్నతులకు తెలంగాణ ప్రభుత్వం పచ్చజెండా

హైదరాబాద్: తెలంగాణలో ఉపాధ్యాయుల పదోన్నతులకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. దీనికి సంబంధించిన దస్త్రంపై సీఎం రేవంత్‌రెడ్డి సంతకాలు చేశారు. ఈ నేపథ్యంలో త్వరలో ఎస్జీటీలు, స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు రానున్నాయి. దీనికి సంబంధించి రెండు రోజుల్లో షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది.

రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2000 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు లభించే అవకాశం ఉంది. స్కూల్ అసిస్టెంట్లకు గెజిటెడ్ హెడ్‌మాస్టర్‌లుగా పదోన్నతి రావాల్సి ఉంది. గతేడాది సుమారు 1500 మంది స్కూల్ అసిస్టెంట్లకు ఈమేరకు పదోన్నతి ఇచ్చారు. కొన్ని కారణాల వల్ల మల్టీజోన్-2లో మిగిలిపోయినవి, పదవీ విరమణ వల్ల సుమారు 750 గెజిటెడ్ హెచ్‌ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతి ఇచ్చి వీటిని భర్తీ చేయాల్సి ఉంటుంది. కొంతకాలంగా ఉపాధ్యాయులు దీనికోసం ఎదురుచూస్తున్నారు. తాజాగా దీనికి సంబంధించిన ఫైల్ క్లియర్ అయ్యింది. పదోన్నతులతో ఖాళీ అయ్యే స్కూల్ అసిస్టెంట్ పోస్టులను ఎస్జీటీలతో భర్తీ చేయనున్నారు. అదేవిధంగా డీఎస్సీ-2012 తర్వాత పీఈటీ, భాష పండితులకు కూడా అప్‌గ్రేడ్ చేయాల్సి ఉంది. వీరు దాదాపు 800 మంది ఉన్నారు. వారి పదోన్నతికి కూడా ప్రభుత్వం అనుమతించినట్లు సమాచారం. ఇలా దాదాపు 2 వేల మంది పదోన్నతులు పొందే అవకాశం ఉంది. జూన్ 30 వరకు ఉన్న ఖాళీలను ఆధారంగా తీసుకుని ఈ ప్రక్రియ చేపట్టనున్నట్లు సమాచారం. ఇప్పటికే చాలా పాఠశాలల్లో రెగ్యులర్ హెడ్‌మాస్టర్లు లేకపోవడం వల్ల.. ఈ కొరత తీర్చేందుకు ప్రభుత్వం వేగంగా ఈ ప్రక్రియను పూర్తిచేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.




» కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి ఛాంపియన్.

» దళితులు, బలహీన వర్గాలకు అనుకూలంగా కాంగ్రెస్ చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది.

సామాజిక న్యాయానికి ఛాంపియన్ కాంగ్రెస్ పార్టీ అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దళితులకి, బలహీనవర్గాలకు అనుకూలంగా కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకుందన్నారు. బలహీన వర్గాల ముఖ్యమంత్రి అని ప్రకటించిన బీజేపీ కనీసం శాసనసభ నాయకత్వం ఇవ్వలేకపోయిందని విమర్శించారు. బలహీన వర్గానికి చెందిన బండిసంజయ్ ని రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి అకారణంగా తొలగించిందన్నారు. బీజేపీ బడుగు బలహీన వర్గాలకు వ్యతిరేకమని విమర్శించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేసి తీరుతామని అన్నారు పొన్నం. రిజర్వేషన్ల తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు వెళ్తామని చెప్పారు. కులగణనకి అనుకూలంగా కాంగ్రెస్ ముగ్గురికి మంత్రి పదవులు , ఎమ్మెల్సీ స్థానాలు ఇచ్చిందన్నారు. రిజర్వేషన్ లకి వ్యతిరేకంగా పోరాడిన కరుడుగట్టిన బలహీన వర్గాల వ్యతిరేకి రాంచంద్రరావుకి బీజేపి అధ్యక్ష పదవి కట్టబెట్టిందని ఆరోపించారు. రిజర్వేషన్లపై తమను ప్రశ్నిస్తున్న బీజేపీ నాయకులు ముందుగా వారి అలోచన విధానాన్ని మార్చుకోవాలని సూచించారు.

కిషన్ రెడ్డి తన మంత్రి పదవికి రాజీనామా చేసి అరవింద్, లక్ష్మణ్, ఈటెల రాజేందర్, అర్ కృష్ణయ్య లాంటి బిసిలకి ఇవ్వాలని సూచించారు పొన్నం . రాష్ట్రపతి వద్ద ఉన్న బీసీ రిజర్వేషన్లకు బీజేపి సహాకరించాలని పొన్నం చెప్పారు.

## మామునూరు విమానాశ్రయం, టెక్స్‌టైల్ పార్క్‌పై మంత్రుల సమీక్ష



హైదరాబాద్: ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధిపై మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమీక్ష చేపట్టారు. మామునూరు విమానాశ్రయం, టెక్స్‌టైల్ పార్క్‌పై ఈ భేటీలో చర్చించారు. భూగర్భ డ్రైనేజీ, భద్రకాళి ఆలయ అభివృద్ధిపై సమీక్షించారు. గ్రేటర్ వరంగల్ అభివృద్ధి, ఔటర్ రింగ్ రోడ్డు, రైల్వే పనుల ప్రగతిపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# సైనికులారా..

## మీ వివాదాలు మాకొదిలేసి దేశసేవ చేయండి..!

**కుటుంబాలకు దూరంగా.. ఎలాంటి వాతావరణ పరిస్థితుల్లోనైనా దేశ సరిహద్దుల్లో ఉండి సైనికులు నిర్విరామంగా విధులు నిర్వర్తిస్తుంటారు.**



కుటుంబాలకు దూరంగా.. ఎలాంటి వాతావరణ పరిస్థితుల్లోనైనా దేశ సరిహద్దుల్లో ఉండి సైనికులు నిర్విరామంగా విధులు నిర్వర్తిస్తుంటారు. శత్రుమూకలను అడ్డుకుంటూ ప్రజలను కంటికిరెప్పలా కాచుకుంటారు. వారికోసం కేంద్ర ప్రభుత్వం వినూత్న సేవలను అందుబాటులోకి తీసుకురానుంది. . 'నల్సా వీర్ పరివార్ సహాయతా యోజన 2025' పేరుతో సైనికుల కుటుంబాలకు న్యాయసహాయం అందించనుంది. జమ్మూకశ్మీర్‌లోని శ్రీనగర్‌లో జస్టిస్ సూర్యకాంత్ ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. ఆయన ప్రస్తుతం నల్సా (నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ)కు ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా ఉన్నారు.

ఆపరేషన్ సిందూర్ తర్వాత ఈ పథకం ఆలోచన వచ్చిందని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. సరిహద్దుల్లో వీరోచితంగా పోరాడుతున్న సైనికులకు న్యాయవ్యవస్థ నుంచి సహాయం అందాలని జస్టిస్ సూర్యకాంత్ భావించారని పేర్కొన్నాయి. దీనికింద వారు సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించనున్నారు. జవాన్లు కఠినమైన భౌగోళిక ప్రాంతాల్లో విధులు నిర్వర్తిస్తుంటారు. వారికి తరచూ సెలవులు దొరికే పరిస్థితి ఉండదు. అలాంటప్పుడు కుటుంబ ఆస్తిపాస్తులు, గృహసంబంధమైన వివాదాల విషయమై కోర్టు విచారణకు హాజరయ్యే వీలు ఉండదు. ఈ విచారణలకు ఎలాంటి ఆటంకం కలగకుండా కొనసాగేలా ఈ స్కీమ్ కింద నల్సా ఏర్పాట్లు చేస్తుంది. సైనికుల తరఫున కేసుల్ని ముందుకుతీసుకెళ్తారు. బీఎస్‌ఎఫ్, సీఆర్‌పీఎఫ్, ఇండో టిబెటెన్ బోర్డర్ పోలీస్ లకు కూడా ఈ సహాయం అందనుంది.

## జైపాల్ రెడ్డి లేకుంటే తెలంగాణ వచ్చేది కాదు.. ఆయన సహకారం ఎప్పటికీ మరువలేం

మొదటిపేజీ తరువాయి

ప్రముఖ ఆర్థిక నిపుణులు మోహన్ గురుస్వామికి జైపాల్ రెడ్డి డెమోక్రసీ తొలి అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. జైపాల్ రెడ్డికి ప్రతిపక్ష పార్టీలతో కేవలం సిద్ధాంతపరంగా మాత్రమే విభేదాలు ఉండేవని, రాజకీయాల్లో ఆయన 40 ఏళ్ల పాటు అజాతశత్రువుగా ఉన్నారని కొనియాడారు. సమాచార హక్కు చట్టం రావడంలో జైపాల్ రెడ్డి పాత్ర ఎంతో ఉందన్నారు. సంస్కరణల అమలుకు జైపాల్ రెడ్డి ఎంతో తాపత్రయపడేవారన్నారు. కల్వకుర్తి ప్రాంతంలో మార్పుల కోసం జైపాల్ రెడ్డి ఎంతో కృషి చేశారని అన్నారు.

తెలంగాణ నుంచి పీవీ నర్సింహా రావు తర్వాత అంత పేరు తెచ్చుకున్నది జైపాల్ రెడ్డి మాత్రమేనన్నారు. రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గాలని జైపాల్ రెడ్డి చెప్తుండేవారని ఆయన నమ్మిన సిద్ధాంతాన్ని మేం ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. వ్యక్తిగత రాజకీయాలకంటే సిద్ధాంతపరమైన రాజకీయాలు ముఖ్యమన్నారు. ప్రస్తుతం ఐడియోలాజికల్ పాలిటిక్స్ పోయి స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయని.. సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసేవాళ్లు దేశ రాజకీయాల్లో తగ్గుతూ వస్తున్నారని.. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదమని అభిప్రాయపడ్డారు. యూనివర్శిల నుంచే సిద్ధాంతపరమైన రాజకీయాలు తయారు అవుతాయని పేర్కొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి నిద్రలో కూడా కేసీఆర్ గుర్తుకు వస్తున్నారు



ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాలు, భవిష్యత్ కార్యాచరణపై బీఆర్ఎస్వీ నేతలకు హరీశ్‌రావు దిశానిర్దేశం చేశారు.

"రేవంత్‌రెడ్డి ఏనాడూ జై తెలంగాణ అనలేదు. ఉద్యమ గుర్తులు, చరిత్ర చెరిపేసే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి పాలనలో నీళ్లు ఆంధ్రాకు, నిధులు దిల్లీకి వెళ్తున్నాయి. కాంగ్రెస్, భాజపా, చంద్రబాబు కలిసి రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారు" అని ధ్వజమెత్తారు. ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని.. కృష్ణా, గోదావరి జలాల్లో వాటాను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. గురు శిష్యులు కలిసి తెలంగాణకు చేస్తున్న అన్యాయాన్ని ప్రజలకు వివరిస్తామన్నారు. గోదావరి జలాలను ఏపీకి తరలించే కుట్ర చేస్తున్నారని, రేవంత్‌రెడ్డి నిలదీసే పరిస్థితి లేదన్నారు. కేసీఆర్ నేతృత్వంలో మరో ఉద్యమానికి శ్రీకారం చుడతామని, అవసరమైతే భారత రాష్ట్రసమితి తరఫున సుప్రీంకోర్టుకు వెళ్తాం" అని హరీశ్‌రావు తెలిపారు.

# శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధిలో మైలురాళ్లు

# భవిష్యత్తు తరాలకు పటిష్ట పునాదులు : మంత్రి పొన్నం

జనసముద్రం న్యూస్ జూలై 27కరీంనగర్
శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధి పథంలో వేగంగా దూసుకెళ్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం కరీంనగర్ లోని శాతవాహన యూనివర్సిటీలో పరిపాలన విభాగం మొదటి అంతస్తు నిర్మాణానికి (రూ.9 కోట్లు), అంతర్గత నీటి సరఫరా పైప్‌లైన్ (రూ.2.10 కోట్లు) పనులకు శంకుస్థాపన చేశారు. అంతేగాక, పునరుద్ధరించిన యూనివర్సిటీ ఆడిటోరియంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,



వీసీ ఉమేష్ కుమార్, ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్ తదితరులు పాల్గొన్నారు. వికాసానికి వేదికగా శాతవాహన యూనివర్సిటీ పరిపాలన భవనాన్ని నిర్మించాల్సిన ఆవశ్యకతను గతంలోనే గుర్తించినట్లు గుర్తుచేశారు మంత్రి పొన్నం. మార్క్ ఫెడ్ చైర్మన్ గా ఉన్నప్పుడు ఈ స్థలాన్ని చూపించి 200 ఎకరాలు సేకరించారని, వైఎస్సార్ హయాంలో శంకుస్థాపన జరిగిందన్నారు. ఎంపీగా ఉన్నప్పుడు యూనివర్సిటీకి కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని పూర్తి చేశామని వివరించారు. విద్యాభివృద్ధే లక్ష్యం శాతవాహన యూనివర్సిటీకి ఇంజనీరింగ్, ఫార్మసీ, లా కాలేజీలు తెచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదని పేర్కొన్నారు. ఫుడ్ అండ్ సైన్స్ కోర్సులు ప్రవేశపెట్టిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుతం యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలో మొదటి ఫేజ్ కౌన్సిలింగ్ లో 160 సీట్లు నిండినట్లు తెలిపారు.

# మంద కృష్ణ మాదిగ కి ఘన సన్మానం

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూలై 27
బోయిన్ పల్లి మల్లారెడ్డి గార్డెన్స్ నందు మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో నిర్వహించిన యస్.సి., యస్.టి., బి.సి., మైనారిటీల ఆలయ బాలయ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా దళిత, బహుజన, పీడిత వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న దళిత నాయకుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ కి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఘన స్వాగతం పలికి సన్మానించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య



అతిధులుగా కేంద్ర మంత్రివర్యులు జి.కిషన్ రెడ్డి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొని, మంద కృష్ణ మాదిగ ని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, మంద కృష్ణ దశాబ్దాలుగా దళితుల వర్గీకరణ %ఓ% హక్కుల కోసం చేపట్టిన ఉద్యమాలు తెలుగు రాష్ట్రాల్లో చరిత్రలో నిలిచిపోతాయి అని, రాష్ట్రపతి చేతులు మీదుగా పద్మశ్రీ అవార్డు అందుకోవడం చాలా గర్వకారణం అని, అదేవిధంగా వారి కష్టానికి తగిన గుర్తింపు లభించిందని వడ్డేపల్లి రాజేశ్వరరావు తెలియజేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్య,వైద్య రంగాల్లో మౌలిక మార్పులకు శ్రీకారం

- కలెక్టర్ తో కలిసి ఆన్ లైన్ తరగతులు ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

జనసముద్రం న్యూస్ జూలై 27
కరీంనగర్
విద్య, వైద్య రంగాల్లో మౌలిక మార్పులకు రాష్ట్రంలోని ప్రజాప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఇల్లంతకుంట మండలం రహీంఖాన్ పేట గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో ఆన్ అకాడమీ ద్వారా ఆన్ లైన్ తరగతులను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం



విద్య,వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తోందని చెప్పారు. అందులో భాగంగానే పాఠశాలల్లో ముఖ్యంగా మోడల్ స్కూళ్లల్లో ఆన్ లైన్ తరగతులపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగానే ఆన్ లైన్ తరగతులు ప్రారంభిస్తున్నామన్నారు. ఈ నూతన విధానం ద్వారా విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభంగా అర్థం చేసుకోవడమే కాకుండా సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం లభిస్తుందన్నారు. ఒక పాఠాన్ని మళ్లీ వినేందుకు వీలుకలుగుతుందని చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకుంటూ భవిష్యత్తును నిర్దేశించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి వినోద్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, ఇల్లంతకుంట తహసీల్దార్ ఎంఏ ఫారుఖ్, మండల అభివృద్ధి అధికారి వై.శశికళ, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు ఊట్కూరి వెంకటరమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎనగందుల ప్రసాద్, పార్టీ నాయకులు పసుల వెంకటి, పాశం రాజేందర్ రెడ్డి, ఆకుల సత్యం, సురేందర్ రెడ్డి, బత్తిని నారాయణ తోపాటు కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# టెన్త్ విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి..

- మోదీ కానుకగా టెన్త్ క్లాస్ విద్యార్థినీ, విద్యార్థులందరికీ సైకిళ్లు అందిస్తున్న కేంద్రమంత్రి బండి సంజయ్
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ..

జనసముద్రం న్యూస్ జూలై 27
జమ్మికుంట
కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులందరికీ మోడీ కానుకగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదినోత్సవం సందర్భంగా సైకిళ్ల పంపణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఆ ప్రోగ్రాం లో భాగంగానే జమ్మికుంట రూరల్ విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లను శనివారం రోజున అందించడం జరిగిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. జమ్మికుంట రూరల్ లో ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి విద్యార్థిని



విద్యార్థులకు శనివారం రోజున సైకిళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి ముందుగా విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రధానమంత్రి “నరేంద్రమోదీ కానుక” పేరుతో కేంద్ర మంత్రి బండి సంజయ్ స్వయంగా వివిధ సంస్థల నుండి సేకరించిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్సార్) నిధులతో ఈ సైకిళ్లను కొనుగోలు చేసి పేద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారని తెలిపారు.. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో దాదాపు 20 వేల సైకిలను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ విద్యార్థినీ విద్యార్థులకు అందజేసే మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మొత్తం 20 వేల సైకిళ్లను దశలవారీగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే విద్యార్థినీ విద్యార్థులు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే అధిక శాతం ఉంటారని , ఆ పిల్లలు తమ ఇంటి నుండి స్కూల్ దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాల్లేక,ఆటోలు, బస్సులు వెళ్లే స్తోమత లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.విద్యార్థుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని టెన్త్ బాలబాలికలకు రవాణా ఇబ్బంది ఉండకూడదనే సదుద్దేశంతో బండి సంజయ్ కుమార్ ప్రధాని మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు ,ఓ బి సి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శి పుల్లూరు ఈశ్వర్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు గిరవేణి ఐలయ్య యాదవ్ ,మండల కార్యదర్శి సమ్మయ్య , ఇల్లందు రాజమల్లు, బూత్ అధ్యక్షులు గుడ్డ రాజు ,రవి, శ్రీను, రాకేష్ , అలాగే ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య సార్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలంటే చదువే కీలకం. కలెక్టర్ ఇలా త్రిపాఠి

జనసముద్రం న్యూస్ జూలై 27
జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదగాలంటే బాగా చదువుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తో కలిసి నార్కెట్ పల్లి గురుకుల కళాశాలలను సందర్శించారు ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి భవిష్యత్తుకు



మార్గనిర్దేశం చేశారు. ఉన్నత స్థానాలకు ఎదగాలంటే బాగా చదువుకోవాలని చదువులతో పాటు క్రీడలు. స్విమ్మింగ్. రన్నింగ్.వంటి అంశాలపై దృష్టి సారించాలని ఆమె అన్నారు విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు

# డీఎస్పీ మహేష్ సేవలను స్మరించుకున్న బండి సంజయ్



జనసముద్రం న్యూస్ జూలై 27 కరీంనగర్
హుజురాబాద్ ఏసీపీ మాధవి నివాసానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం వెళ్లి, ఇటీవల మరణించిన ఆమె భర్త డీఎస్పీ జీదుల మహేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భనలో బండి సంజయ్‌తో పాటు మాజీ మేయర్ సునిల్ రావు కూడా పాల్గొన్నారు. మహేష్‌తో తన అనుబంధాన్ని గుర్తు చేసుకున్న మంత్రి, మాధవిని ఓదార్చారు. మహేష్ కుమారులకు ధైర్యంగా ఉండి చదువులో మంచి ప్రగతి సాధించాలని సూచించారు. మహేష్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

# లిటిల్ బడ్స్ హై స్కూలు లో బోనాల పండుగ సంబురాలు



యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.27)
జనసముద్రం న్యూస్
బీబీనగర్ మండల కేంద్రంలో గల లిటిల్ బడ్స్ హై స్కూలు లో తెలంగాణ రాష్ట్ర ప్రతిష్ఠాత్మక పండుగ అయినటువంటి బోనాల పండుగను అంగరంగ వైభవంగా,విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి,కనకాడప్పుల మోతలు,డిలంకళ్ళం డప్పుల విన్యాసాలతో పోతురాజుల ఆటలతో సంబురంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ మల్లగారి శ్రీనివాస్ మాట్లడుతూ విద్యార్థులను పుస్తకాల పురుగుల మార్చడం మా



ఉదేశ్యం కాదు అని,ఏదేనా విషయన్ని ప్రాక్టికల్ అలోచించి,పూర్తిగా అర్థవంతమై జ్ఞానాన్ని అందించేలా మా స్కూలు లో విద్యాబోధన జరుగుతుంది అని,అందులో భాగంగానే పండుగల విశిష్టతని,తెలియజేసేలా,బోనాల పండుగ సంబురాలను మా పాఠశాలలో నిర్వించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సుక్క కాశీవిశ్వనాథ్,ఉపాద్యాయ బృందం,పాటశాల సిబ్బంది,విద్యార్థుల తల్లితండ్రులు,గ్రామ పెద్ద పెద్దలు,యువకులు తదితరులు పాల్గోన్నారు.

# పూర్వ ప్రాథమిక విద్య పిల్లల మేథోశక్తిని పెంచుతుంది

- ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రతిభ





కోరుట్ల నియోజకవర్గం: ప్రతినిధి జూలై 27 (జన సముద్రం)
మెట్ పల్లి: పూర్వ ప్రాథమిక విద్య పిల్లల మేథోశక్తిని పెంచుతుంది అని ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రతిభ అన్నారు. మెట్ పల్లి ఐసిడిఎస్ ఆఫీస్ ప్రాజెక్టులో భాగంగా పట్టణంలోని కాశీ భాగ్ అంగన్వాడి సెంటర్ లో కార్యక్రమం లో భాగంగా అంగన్వాడి టీచర్ అనురాధ పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యలో భాగంగా నీలం రంగును పరిచయం చేయడం జరిగింది. సూపర్వైజర్ ప్రతిభ మాట్లాడుతూ ఈ విధంగా కలర్లను వస్తువులతో ఆకట్టుకునేలా చేసి బోధిస్తే పిల్లల మేథోశక్తిని పెంచడానికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ప్రతిభ, అంగన్వాడి కార్యకర్త అనురాధ, ఆయా స్వరూప,తల్లిదండ్రులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.27)
జనసముద్రం న్యూస్
ఘట్కేసర్ మునిసిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొక్క సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో,బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన అసభ్యకర వ్యాఖ్యలపై ఘట్కేసర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదును పోలీస్ స్టేషన్ సీఐ పి పరశురాం కి ఇవ్వడం జరిగింది.ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవాన్ని కించపరిచేలా ఉండటంతో,తగినచర్యలు తీసుకోవాలని యూత్ కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కార్తీక్,రఫీయుదిన్,కృష్ణ,సల్మాన్ రాజ్,సాయి కుమార్ పాల్గొన్నారు.

# బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శిని కలిసిన ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.27) జనసముద్రం న్యూస్
ఘట్కేసర్:–
న్యూ డిల్లీలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత వ్యవహారాల) బి.ఎల్.సంతోష్ ని కలిసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి.వారితో పాటు సీనియర్ నాయకులు గోంగళ్ళ బాలేష్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో నేడు జరిగే సభ వాల్ పోస్టర్లు విడుదల

జనసముద్రం
ప్రతినిధి జన్నారం
మండలం
మంచిర్యాల జిల్లా జన్నారం మండలం లోని గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో నేడు ఉట్నూరు లోని హెచ్ కె జి ఎం ఫంక్షన్ హాల్ లో జరిగే కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను మంచిర్యాల జిల్లా అధ్యక్షులు



ధారంగుల ఎల్లయ్య జనరల్ సెక్రెటరీ వేముల నరసయ్య జన్నారం మండల అధ్యక్షులు బోడ కిషన్ నాయక్ నిర్మల్ జిల్లా కార్యదర్శి చందం రాజమౌళి దేవరకొండ సంధ్యారాణి ఆధ్వర్యంలో విడుదల చేశారు వారు మాట్లాడుతూ నేడు ఉట్నూర్ లో జరిగే సభకు జన్నారం మండలంలోని ఉన్న అన్ని గ్రామాల ప్రజలు వందలాదిగా తరలి రావాలని భూముల కొరకు ఎన్నో సంవత్సరాలుగా పోరాడుకుంటూ కేసుల పాలై జెల్ల చుట్టూ తిరిగిన మనందరం కలిసికట్టుగా పోరాడి వ్యవసాయ పోడు భూములను పొందాలని వారు అన్నారు ఈ సభకు వందలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం పార్టీ సభ్యులందరూ పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమం

● పాల్గొన్న మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్,మున్సిపల్ అధ్యక్షులు ముత్యాలు యాదవ్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.27) జనసముద్రం న్యూస్



ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని 6వ మరియు 11వ వార్డు ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ పథకం కింద వచ్చిన వారి ఇండ్లకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలు యాదవ్.ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ చిత్తశుద్ధితో అభివృద్ధి,సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని,పేద వాడి కలలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని,అర్హులందరికీ ఇండ్లు కట్టించి ఇవ్వడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని,రానున్న రోజుల్లో రెండవ విడత కింద మల్లి వచ్చే అవకాశం ఉందని తెలిపారు.అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని పేదలకు ఇల్లు కట్టుకోవడానికి 5 లక్ష రూపాయలు మంజూరు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం మహోత్సవం కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గంలోని ఘట్కేసర్ మున్సిపాలిటీలో పలు వార్డులో పలువురు నాయకులతో కలిసి భూమి పూజ చేసుకున్నాం అని తెలిపారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్,డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు,మోనార్టీ అధ్యక్షులు ఫరూక్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్,యూత్ అధ్యక్షుడు బొక్క సంజీవ్ రెడ్డి,నాయకులు సిరాజ్,కాయుమ్, ఖలీం,మునిసిపల్ సేవాలాల్ నాయకులు బాబు,కడుపోల రాజు,సల్మాన్ రాజు, అవుషాపుర్ బాలకృష్ణ,సాయి,వార్డు ఇంచార్జ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లాలో విద్యార్థులకు సమాజిక అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్.

( జనసముద్రం న్యూస్ ప్రతినిధి జాకీర్ హుస్సేన్ )





విద్యార్థులకు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని ఉద్దేశంతో అశోక్ కుమార్ ఐపీఎస్, సూపరిండెంట్ ఆఫ్ పోలీస్, జగిత్యాల ప్రారంభించిన పోలీస్ పాఠశాల కార్యక్రమం ట్రాఫిక్ ఎస్.ఐ ఆధ్వర్యంలో గౌతమ్ మోడల్ స్కూల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం . ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాల నివారణ, గంజాయి వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థుల్లో చిన్నప్పటి నుండే అవగాహన పెంపొందిస్తే, రాబోయే రోజుల్లో బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దవచ్చు అనే ఉద్దేశంతో జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ ఆలోచన మేరకు పోలీస్ పాఠశాల అనే ప్రత్యేక కార్యక్రమం ప్రారంభించడ%శీ% జరిగింది. అందులో బాగంగా ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేష్ ఆద్వర్యం లో జిల్లా కేంద్రం లో గల గౌతమ్ మోడల్ స్కూల్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సందర్భంగా ట్రాఫిక్ ఎస్.ఐ మాట్లాడుతూ. పిల్లలకు సమాజం లో జరిగే సామాజిక అంశాలపై సరైన అవగాహన కల్పిస్తే, రేపటి సమాజం మరింత భద్రమవుతుంది అనే ఉద్దేశంతో పోలీస్ పాఠశాల కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ట్రాఫిక్ నియమాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలు సురక్షిత ప్రయాణ పద్ధతులు ,రోడ్డు పై ఎలా సురక్షితంగా నడవాలి, రోడ్డు దాటేటపుడు పాటించవలసిన నియమాలు ,సైకిల్ నడిపేటప్పుడు, కుటుంబ సభ్యులతో కార్, బస్సుల్లో ప్రయాణించేటప్పుడు తీసుకోవాలసిన జాగ్రత్తలు,హెల్మెట్, సీటుబెల్ట్ వాడక ప్రాముఖ్యత,రోడ్ల పై మొబైల్ వాడకం వల్ల జరిగే ప్రమాదాలు,రోడ్డు ప్రమాదాలు జరిగినపుడు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలు అవగాహన కల్పించడం జరిగినది. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఒకవేళ సైబర్ నేరానికి గురి అయినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని అవగాహన కల్పించారు. ప్రస్తుత%శీ% డిజిటల్ అరెస్ట్ , జాబ్ ఫ్రాడ్ , సైబర్ స్లావరీ, సైబర్ స్టాకింగ్ ,ఏపీక్ ఫైల్ని ఉపయోగించి నకిలీ కస్టమర్ కేర్ మోసాలు, ఎక్కువగా జరుగుతున్నాయని వీటి పైన జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అదేవిధంగా వాట్సప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను ఎక్కువ వాడుతున్నారు కాబట్టి వాటిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. విద్యార్థులు తమ దృష్టి కెరీర్ మీద మాత్రమే ఉండాలని,నిషేధిత డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని సూచించారు. యొక్క కార్యక్రమాల ద్వారా నేర్చుకున్న విషయాలను తమ తల్లిదండ్రులకు ఇంటి దగ్గర ఉన్న చుట్టుపక్కల వారికి వివరించి రోడ్డు ప్రమాదాలు నివారించడానికి వారియర్స్ గా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అరుంధతి ట్రాఫిక్ సిబ్బంది సంతోష్ ,లక్ష్మీనారాయణ, లక్ష్మణ్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఎంపీ డీకే అరుణ స్వాగతం.

జనసముద్రం న్యూస్ ప్రతినిధి జాకీర్ హుస్సేన్ )






బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామ్ చందర్ రావు, జాతీయ ఉపాధ్యక్షులు డీకే అరుణ లను ఘనంగా స్వాగతించిన బిజెపి శ్రేణులు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన తరువాత మొదటి సారి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పర్యటనకు విచ్చేసిన ఎన్ రామ్ చందర్ రావు ను మరియు బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ను జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ తో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి లు పూర్ణ కుంభంతో ఘనంగా స్వాగతించి,వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమం లో కట్ట సుధాకర్, చేవెళ్ల మహేందర్, పాపా రావు, దేపల్లి అశోక్ గౌడ్,చెంది మహేందర్ రెడ్డి, పవన్ కుమార్, వెంకటేష్ గుప్త, మనోహర్ రెడ్డి, నర్సింహా గౌడ్, మండల అధ్యక్షులు రణధీర్ గౌడ్, మహేందర్ రెడ్డి, ప్యాట అశోక్, వంశీ కృష్ణ, మల్చలం మురళి తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రామ్ చందర్ రావు నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం లో బిజెపి బలోపేతం అవుతుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అఖండ విజయం సాధిస్తుందని కార్యకర్తల్లో పూర్తి విశ్వాసం ఉందని అన్నారు. గతంలో తెలంగాణ ఉద్యమ సమయంలో జాతీయ నాయకురాలు సుష్మ స్వరాజ్ ను 2018 ఎన్నికల్లో జాతీయ అధ్యక్షులుగా ఉన్న అమిత్ షా ను అదే విధంగా అనేక మంది నాయకులను ఘనంగా స్వాగతం పలికిన గడ్డ తిమ్మాపూర్ చౌరస్తా అని గుర్తుచేసారు. కార్యక్రమం లో జిల్లా నాయకులు,మండల అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి, హరిభూషణ్, ఎదిర రాజు షాద్ నగర్ నియోజకవర్గం ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బాధిత మళ్లీ మహిళలకు రక్షణ భరోసా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్.

( జనసముద్రం న్యూస్ ప్రతినిధి జాకీర్ హుస్సేన్ )



భరోసా సెంటర్ ద్వారా బాధిత మహిళలకు రక్షణ, భరోసా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ . లైంగిక వేధింపులు, గృహహింసకు, అత్యాచారాలకు గురైన బాధితులకు న్యాయ, వైద్య, మరియు సైకాలజికల్ సపోర్టు వంటి సేవలు ఒకే దగ్గర అందించాలన్న సంకల్పంతో భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు. జగిత్యాల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో భరోసా సెంటర్ యొక్క పని తీరు మరియు బాధిత మహిళలకు అందుతున్న సేవల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా లైంగిక, భౌతిక దాడులకు గురైన బాధితులకు భరోసా సెంటర్ లో కల్పించే న్యాయ సలహాలు,సైకలాజికల్ కౌన్సెలింగ్, వైద్య పరంగా తీసుకుంటున్న చర్యలు,మహిళల వేధింపులపై నమోదు అవుతున్న కేసుల వివరాలు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.పోక్సో, అత్యాచారా కేసులలో బాధితులను హక్కున చేర్చుకొని, వారిలో ధైర్యాన్ని నింపి, వారి సమస్యకు సత్వర పరిష్కారం చూపే దిశగా అన్నిరకాల సేవలను భరోసా సెంటర్ నందు అందించాలని అన్నారు. డ్యూటీ పరంగా ఎలాంటి సమస్యలున్న మా దృష్టికి తీసుకురావాలని, ఒక్కొక్క విభాగానికి చెందిన సిబ్బంది అందిస్తున్న సేవలను వివరంగా అడిగి తెలుసుకొని, తగు సలహాలు సూచనలు చేశారు. భరోసా సిబ్బందిని ఉద్దేశించి ఎస్పి మాట్లాడుతూ బాధితులకు న్యాయం అందించడంలో ఎలాంటి అలసత్వం చూపరాదని, రాత్రి పగలు అని తేడా లేకుండా ఎల్లవేలలా పిల్లల, మహిళల రక్షణకు అందుబాటులో ఉండాలని సూచించారు. బాధితులకు ఎలాంటి అసౌకర్యం కలగనీయకుండా అన్ని శాఖల అధికారుల కో-ఆర్డినేషన్ తో విధులు నిర్వహించాలని అన్నారు. భరోసా సెంటర్ సేవల గురించి జిల్లాలో విద్యార్థులకు, మహిళలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించలని భరోసా సెంటర్ సిబ్బందికి సూచించారు.జిల్లాలో భరోసా సెంటర్ ప్రారంభమైన నాటి నుండి సత్ ఫలితాలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న భరోసా సిబ్బందిని ఎస్పీ గారు అభినందించారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న పొట్టోల శ్యామ్ గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.27) జనసముద్రం న్యూస్



బీబీనగర్ మండల కేంద్రంలోని గోకుల్ నగర్ లో అన్నంపట్ల గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు మెరుగు శివ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ భువనగిరి నియోజకవర్గం అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి,మండలం అధ్యక్షులు కొలను నిఖిల్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అంబటి మల్లేష్ ని పరామర్శించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జులై 27



మూసాపేట డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ తండ్రి అంబటి మల్లేష్ గత ఆరు రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఎర్రగడ్డలోని ప్రైవేట్ ఆసుపత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , స్థానిక మాజీ కార్పొరేటర్ శ్రావణ్ కుమార్ తో కలిసి మల్లేష్ ని పరామర్శించారు. ఆసుపత్రిలోకి వెళ్లి ఐసీయూలో ఉన్న మల్లేష్ ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన ఎమ్మెల్యే , వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలను తెలుసుకున్నారు. మల్లేష్ మనవరాలు అయిన డాక్టర్ అంబటి సాయి కీర్తన కూడా ఆయన ఆరోగ్య స్థితిని ఎమ్మెల్యే కి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మల్లేష్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, అంబటి శ్రీనివాస్ .లావణ్య దంపతులతో మాట్లాడి ధైర్యం చెప్పారు

## ఘనంగా మాజీ పిఎసిఎస్ ఛైర్మన్ వాకిటి సంజీవరెడ్డి జన్మదిన వేడుకలు

● శుభాకాంక్షలు తెలియజేసిన పిఎసిఎస్ ఛైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.27) జనసముద్రం న్యూస్



బీబీనగర్ మండల పరిధిలోని కొండమడుగు గ్రామానికి చెందిన మాజీ పిఎసిఎస్ ఛైర్మన్ ప్రస్తుత డైరెక్టర్ వాకిటి సంజీవరెడ్డి జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన బీబీనగర్ పిఎసిఎస్ ఛైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి.వారితో పాటు శుభాకాంక్షలు తెలిపిన వారిలో వాకిటి నరసింహారెడ్డి,కొప్పుల లక్ష్మారెడ్డి,బద్దం శ్రీనివాస్ రెడ్డి,గూడూరు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకుల తో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జులై 2



కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయంలో శనివారం నాడు ఎర్రగడ్డ డివిజన్ కు చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే దివంగత మాగంటి గోపీనాథ్ మరణంతో ఆ నియోజకవర్గంలో రాబోయే రోజుల్లో జరిగే ఉప ఎన్నికల్లో ఎర్రగడ్డ డివిజన్ నుంచి భారీ మెజారిటీ బి ఆర్ ఎస్ పార్టీ తరఫున ఇచ్చే విధంగా కృషి చేయాలని. అలాగే ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సారధ్యంలో జరిగిన అభివృద్ధిని ఇంటింటికి వివరించి ప్రజలకు తెలిసేలా చేయాలని. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి చేసిందేమీ లేదని ఆనాడు కెసిఆర్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు తప్ప ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని దీన్ని ప్రజలకు వివరించే బాధ్యత నాయకులు కార్యకర్తలు తీసుకుని ముందుకు వెళ్లాలని దిశా నిర్దేశం చేశారు.

## దశదినకర్మలో పాల్గొని నివాళులర్పించిన గోలి పింగల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.27) జనసముద్రం న్యూస్



బీబీనగర్ వాస్తవ్యులు బేకరీ శ్రీనివాస్ తండ్రి స్వర్గీయ బొల్లినేని రామారావు దశదినకర్మలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళు లర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో నాయకులు మంగ అశోక్,బద్దం వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నార్కట్ పల్లి నూతనంగా మంజూరైన రేషన్ కార్డులు అందజేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం

జన సముద్రం న్యూస్ జూలై 27 నల్గొండ జిల్లా నార్కట్ పల్లి



నార్కెట్పల్లి మండలంలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను ఎమ్మెల్యే వీరేశం ఆర్టీవో అశోక్ రెడ్డితో కలిసి అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందని పేర్కొన్నారు

## జాతీయస్థాయికి ఎంపికైన హుజురాబాద్ కబడ్డీ క్రీడాకారులు

జనసముద్రం న్యూస్ జులై 27 హుజురాబాద్



తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 13 వ తేదీన జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్ కబడ్డీ పోటీలలో పాల్గొని జాతీయస్థాయి కి ఎంపికైన హుజురాబాద్ కబడ్డీ క్రీడాకారులు కాశిరెడ్డి గౌతమ్, మేకల ప్రభాత్ విష్ణు వర్ధన్, వేల్పుల రమ్య, ఈనెల 25, 26,27,28 తేదీలలో చండీగర్ రాష్ట్రంలో జరుగుతున్న జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటున్నట్టుగా కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్. సారయ్య ,సెక్రెటరీ బి. తిరుపతి గౌడ్, జాయింట్ సెక్రెటరీ ఎం.అంజయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు వీరి ఎంపిక పట్ల సీనియర్ క్రీడాకారులు మరియు పలువురు అభినందించారు ..

# ఏడాదిపాలనలో గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- గుడ్లవల్లేరు మండలం అంగుళూరులో... సుపరిపాలనలో తొలి అడుగు ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే
- ఘన స్వాగతం పలికిన ప్రజలు.... పెద్ద ఎత్తున పాల్గొన్న టిడిపి శ్రేణులు
- గ్రామాల్లో రైతాంగ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి...

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జులై. 27.

ఏడాది కూటమి పాలనలో గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరిగినట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గ్రామాల్లో రోడ్లు, త్రాగునీటి వ్యవస్థలు అభివృద్ధి చేయడమే కాక ప్రత్యేక దృష్టి పెట్టి రైతాంగ సమస్యలు పరిష్కరించినట్లు ఆయన వెల్లడించారు. గుడ్లవల్లేరు మండలం అంగులూరు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు ప్రచారాన్ని శనివారం ఉదయం ఎమ్మెల్యే రాము నిర్వహించారు.ఎమ్మెల్యే రాముకు వీధి వీధినా స్థానిక ప్రజలు, టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లిన ఎమ్మెల్యే రాము ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ.... ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ...



స్వామి వారిని దర్శించుకున్న అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఎమ్మెల్యే తో పాటు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పి.వి.పవన్ కుమార్ రెడ్డి దంపతులు,నల్లచెరువు మండల టీడీపీ నాయకులు మరియు భక్తులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

## నేలపాటి శ్యామలమ్మ బౌతికాయానికి నివాళులు అర్పించిన రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు




**రాయచోటి జనసముద్రంన్యూస్ జూలై 27**
రాయచోటి పట్టణం పాతరాయచోటిలో శుక్రవారం రోజు కీ:శే: నేలపాటి అన్నయ్య(మున్సిపల్ మాజీ మేస్త్రి) భార్య నేలపాటి శ్యామలమ్మ మరణించిన విషయం తెలిసి శనివారం రోజు రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు విచ్చేసి బౌతికాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## నార్కట్ పల్లి గురుకుల పాఠశాలను సందర్శించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్

**జన సముద్రం న్యూస్ జులై 27 నల్గొండ జిల్లా నార్కట్ పల్లి**
నార్కట్పల్లి గురుకుల పాఠశాలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ సందర్శించారు విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు విద్యార్థి దశ నుండే ఒక లక్ష్యాన్ని పెట్టుకొని. దాని సాధనకు కృషి చేయాలని. చదువులతోపాటు క్రీడలలో రాణించాలని ఎస్పీ పేర్కొన్నారు
జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే విద్యార్థి దశ కీలకమన్నారు.మొబైల్ ఫోన్లు పక్కనపెట్టి చదువులపై శ్రద్ధ చూపాలని విద్యార్థులకు సూచించారు



## కార్గిల్ విజయ్ దివస్ యుద్ధంలో అమరులైన నివాళులు అర్పించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏ సి ఎస్ రాజు





**( జనసముద్రం న్యూస్ ప్రతినిధి జాకీర్ హుస్సేన్)**
కార్గిల్ యుద్ధంలో పాకిస్థాన్‌పై భారత్ సాధించిన విజయాన్ని పురస్కరించుకుని కార్గిల్ విజయ్ దివస్‌ను గురువారం జగిత్యాల పట్టణంలో ఘనంగా నిర్వహించి యుద్ధంలో అమరులైన వారికి నివాళులు అర్పించారు.
నాయకులు ఏ సి ఎస్ రాజు, పుప్పాల సత్యనారాయణ కాశీ నాదం మాట్లాడుతూ కార్గిల్ విజయ్ దివస్ 27వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని దేశం కోసం ప్రాణాలర్పించినమన సైనికుల త్యాగాలకు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కార్గిల్ విజయ్ దివస్ అనేది కార్గిల్ సంఘర్షణ సమయంలో మన దేశ సమగ్రత సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు ధైర్యంగా పోరాడిన మన సాయుధ దళాల ధైర్యసాహసాలు మరియు త్యాగాలను గౌరవించే ముఖ్యమైన సందర్భం. మహత్తరమైన రోజును భావితరాలకు అందించే విధంగా మనమందరం పాటుపడాలని అన్నారు.
కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏ సి ఎస్ రాజు , చీట్ల గంగాధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశినాథం ,జిల్లా ఉపాధ్యక్షులు సింగం గంగాధర్,వేములపోచమల్లు,వేములదేవరాజం,బషెట్టీప్రభాకర్,మాజీకౌన్సిలర్బండారి మల్లికార్జున్, ఎడమలవెంకట్‌రెడ్డి,కొత్తకొండబాలన్న,బండిసత్యనారాయన, బొందుకురీ శ్రీనివాస్, ఆర్ఎస్ఎస్ వీరన్న, అర్బన్ బ్యాంక్‌డైరెక్టర్ఎండిశమియుద్దిన్ తదితరులు పాల్గొన్నారు

## రోటరీ క్లబ్ జనని ఫౌండేషన్ నోట్ బుక్స్ పంపిణీ





**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :**
శ్రీ ఎలిమినేటి లక్ష్మమ్మ ప్రభుత్వ మహిళ జూనియర్ కళాశాలలో పడమటి శ్యాంసుందర్ యూఎస్ఏ.జన్మదిన సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి మరియు జనని ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 400 నోట్ బుక్స్ మరియు బిపి చెకప్ మిషన్ ను అధ్యక్షులు పలుగుల ఆగేశ్వరావుజనని ఫౌండేషన్ అధ్యక్షులు పడమటి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా కళాశాలకు అందించారు అలుగులఆగేశ్వరావు మాట్లాడుతు జీవితంలో స్థిరపడ్డాక మీరు కూడా సమాజ సేవ చేయాలని అన్నారు ముఖ్య అతిథిగా పట్టణ సీఐ రమేష్ మాట్లాడుతూ యువత తాము ఏం చుకున్న లక్షాలను సాధించుటకు ఇష్టపడి చదవాలని ఫేస్ బుక్ యూట్యూబ్ లకు బానిసలు కావద్దని అన్నారు ఈ కార్యక్రమంలో తవిటి వెంకటనారాయణ కార్యదర్శ దేవేంద్ర చారి కోశాధికారి శెట్టి బాల యాదవ్ మంచి కంటి వెంకటేశం బండారు శ్రీనివాసరావు కరిపే నర్సింగరావు మాటూరి బాలేశ్వర్ కూచిపట్ల సత్యనారాయణ రెడ్డి జిట్టి భాస్కర్ రెడ్డి పాశం పాండర్నాథ్ బెల్లంకొండ లక్ష్మీ నరసయ్య ప్రిన్సిపాల్ వనజ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డుకు మాహర్దశ

- లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ లో చుట్టూ కంపచెట్లు తొలగింపు
- త్వరలో రైతులకు అదే మార్కెట్ యార్డ్ నందు జీవాల సంతకు ఏర్పాట్లు

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జులై 27**
లక్కిరెడ్డిపల్లి మండలంలో రామాపురం రోడ్డు నందు మార్కెట్‌యార్డ్‌లోపల చాలా కాలం నుండి కంపచెట్లు విపరీతంగా పెరిగిపోవడం చూసి గతంలో ఎవరు కూడా పట్టించుకోకుండా ఉండడంతో రాష్ట్ర రవాణా మరియు యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు ఆయన సోదరుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి లక్కిరెడ్డిపల్లె టిడిపి ఇన్చార్జ్మనమల మదన్మోహన్ ఆదేశాల మేరకు మార్కెట్ యార్డ్ లో తక్షణమే చర్యలు చేపట్టిన మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షఫీ నాయక్ జెసిబి





ద్వారా కంపుచెట్లను తొలగింపు చేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గత హయాంలో చుట్టం చూపుగా వస్తూపోతూ రావడం జరిగింది ఎటువంటి అభివృద్ధి లేదు నాడు కూటమి ప్రభుత్వంలోఎక్కడ కూడా అభివృద్ధి కనపడుతుందని నారా చంద్రబాబుతోనే అభివృద్ధి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తో రాయచోటి నియోజకవర్గం అభివృద్ధి పరుగులు పట్టించడం జరిగింది. ఇంకా ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టుతూ మండలాల్లో ప్రజలకు త్రాగునీరు ఇబ్బంది లేకుండా ఏంఅడిగినా వెంటనే స్పందించి బోరు వేపుతున్నారు.
నేనున్నానను అని బోరోసిస్తున్న నాయకుడు కి అదేవిధంగా త్వరలో అదే మార్కెట్ యార్డ్ నందు జీవాలు సంత ఏర్పాటు చేస్తామని రామాపురానికి కొన్ని గ్రామాలు దూరంగా ఉన్నాయని రాత్రి వేళలో ఇబ్బందిగా ఉంటే సంత కూడా శ్రీకారం చేస్తామని తెలియజేశారు.
ఈకార్యక్రమంలోమార్కెట్‌యార్డ్‌సిబ్బంది మహమ్మద్, మల్లినాయుడు తెదేపనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమలతో ప్రభుత్వ భాగస్వామ్యం వల్లే అభివృద్ధి సాధ్యమవుతుంది మంత్రి వివేక్ వెంకటస్వామి.





**( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ జకీర్ )**
హైదరాబాద్ సోమాజిగూడలోని పార్క్ హొటల్‌లో నిర్వహించిన కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ సి ఎల్ ఎల్ ప్రతినిధుల సమావేశంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, పరిశ్రమలు భూగర్భ గనుల శాఖ మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు.
సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో తాను సి ఎల్ ఎల్ సభ్యుడిగా పనిచేసిన అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. శివప్రసాద్ రెడ్డి , గౌతమ్ రెడ్డి ఆహ్వానించడంపై సంతోషంగా ఉంది.దేశం రాష్ట్రాల అభివృద్ధిలో సి ఎల్ ఎల్ కీలక భూమిక పోషిస్తోంది. అని అన్నారు.
1991%-%92 ఆర్థిక సంస్కరణల సమయంలో సిఎల్ఎల్ కీలకంగా వ్యవహరించినదని పేర్కొంటూ, పరిశ్రమల అభివృద్ధిలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, నైపుణ్యాభివృద్ధి .స్కిల్ డెవలప్మెంట్. వంటి రంగాల్లో ప్రభుత్వం పరిశ్రమలు కలిసి పని చేయాల్సిన అవసరాన్ని హైలైట్ చేశారు.
సింగరేణితో కలిసి మంచిర్యాల జిల్లా మందమర్రిలో స్థాపించిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్. గురించి పేర్కొంటూ, అలాంటి సెంటర్లు గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని అవసరం.అన్నారు. ప్లంబింగ్, ఏసీ, సోలార్ మెకానిక్స్ వంటి నైపుణ్యాలను యువత నేర్చుకుంటే ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయని వివరించారు. పరిశ్రమలలాభంతోపాటు సమాజానికి ఉపయోగపడే మార్గాలను కూడా పరిశ్రమలే ఆవిష్కరించాలి. ఇది తమకు భవిష్యత్తులో పెద్ద పెట్టుబడిగా మారుతుంది అని మంత్రి అన్నారు.
సీఎం సూచనల మేరకు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, కొత్త కోర్సుల రూపకల్పన, పాత ఐ టీ ఐ ఎస్‌పునర్నిర్మాణంగురించిప్రస్తావించారు. రోడ్‌మ్యాప్ అవసరంఅయితేపరిశ్రమలసూచనలనుస్వీకరించేంద ుకు సిద్ధంగా ఉన్నాం అని తెలిపారు.
రెడ్డీస్‌లాబ్స్.జి.వి.ప్రసాద్‌నైపుణ్యాభివృద్ధిలోముందుకొచ్చిన మంచి ఉదాహరణగా పేర్కొన్నారు.
పదో తరగతి, ఇంటర్మీడియట్ స్థాయి విద్యార్థులకు ఫ్యాక్టరీల్లో శిక్షణ ఇస్తూ, మేనేజ్మెంట్ స్థాయికి తీసుకెళ్లే విధానాన్నిపరిశ్రమలు ఆలోచించాలని సూచించారు.
కిషోర్ ఐ ఏ ఎస్ మద్దతుగా ఉన్నారని, తెలంగాణ ప్రభుత్వ యంత్రాంగం పరిశ్రమలతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు

## సెయింట్ థామస్ ఆల్టిట్యూడ్ స్కూల్ లో కార్గిల్ విజయ్ దివాస్

- ఘనంగా కార్గిల్ విజయ దినోత్సవం
- స్కూల్ కరస్పాండెంట్ పుష్కూరి కార్తీక్ రావు

**జనసముద్రం న్యూస్ జులై 27 ఎల్కతుర్తి మండలం.**
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సెయింట్ థామస్ అల్టిట్యూడ్ హైస్కూల్లో కార్గిల్ విజయ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్కూల్ కరస్పాండెంట్ పుష్కూరి కార్తీక్ రావు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు భారతదేశ రక్షణ సైన్యం చేసినటువంటి ధైర్య సాహసాలను వివరిస్తూ 1999 సంవత్సరంలో లడక్ లోని ఉత్తర కార్గిల్ జిల్లాలో పర్వత శిఖరాలపై పాకిస్తాన్ దళాలను తమ ఆక్రమిత స్థానాల నుండి తరిమికొట్టినందుకు కార్గిల్ యుద్ధంలో పాకిస్థాన్ పైన భారతదేశం సాధించిన విజయాన్ని గుర్తుచేసుకోవడానికి ప్రతి సంవత్సరం జూలై 26న భారతదేశంలో కార్గిల్ విజయ్ దివాస్ ను కార్గిల్ విజయ దినోత్సవాన్ని జరుపుకుంటామని విద్యార్థిని విద్యార్థులకు తెలియచేశారు.
భారత సైన్యం చేసినటువంటి పోరాట సాహసాలను గుర్తు చేసుకుంటూ భారతదేశం పట్ల అందరికీ



ఉండాల్సినటువంటి దేశభక్తి గురించి ఈరోజు విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయాల్సిన అవసరం ఎంతో ఉందని భావి భారత పౌరులుగా అభివృద్ధి చెందేటువంటి విద్యార్థిని విద్యార్థులకు తమ భారత సైన్యంపాకిస్తాన్‌సైన్యంతోధైర్యంగా పోరాడినటువంటి విషయాలనుసాధించినవిజయాలను తెలియజేయడం వల్ల విద్యార్థులు విద్యార్థులు ధైర్య సాహసాలు దేశభక్తి గురించి అర్థం చేసుకుంటారని
ఈ కార్యక్రమంలో వివరించామని తెలిపారు.
అలాగే విద్యార్థిని విద్యార్థులు జాతీయగీతం ఆలపించి జాతీయ జెండా పట్టుకుని దేశభక్తి గీతాలు ఆలపించి నృత్యాలు చేసి దేశభక్తిని చాటుకున్నారని వివరించారు.ఈ కార్యక్రమంలో స్కూల్
కరస్పాండెంట్ పుష్కరీ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ నవీన్, వైస్ ప్రిన్సిపాల్ మొగిలి, వ్యాయామ
ఉపాధ్యాయుడు తిరుపతి, ఉపాధ్యాయులు సరిత, శ్వేత,లావణ్య,కవిత, మమత, కావ్య, కృష్ణ, రాజేశ్వరి, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీగా ఎల్కతుర్తి మండలం

- హర్ష వ్యక్తం చేస్తున్న రైతులు స్థానిక మండల ప్రజలు.
- కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేన రెడ్డి.

**జనసముద్రం న్యూస్ జులై 27ఎల్కతుర్తి మండలం**
ఎల్కతుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులుఇంద్రసేనరెడ్డిశనివారం రోజున విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎల్కతుర్తి మండలాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తూ మండల రూపురేఖలు మారుస్తున్న హుస్నాబాద్ శాసన సభ్యులు రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలియచేసుకుంటూ గతంలో ఎల్కతుర్తి, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి అనుబంధ మండలాలుగా ఉండేవని హుజురాబాద్ దూరంగా ఉండడంతో రైతులు ఇబ్బంది పడేవారని తెలిపారు, ఇక రైతులకు ఇబ్బంది లేకుండా భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాలను వేరుగా చేసి రెండు మండలాలను నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీలుగా ఎల్కతుర్తి మండలం మంజూరు చేస్తూ జీవో జారీ చేయడానికి కృషి చేసినటువంటి మంత్రి పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## మాజీ సర్పంచ్ నాయకులుస్వర్గీయ డోకె బాలకృష ఘనంగా నివాళులు అర్పించిన మాజీ గవర్నర్..

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
భువనగిరి మండలంలోని కునూరు గ్రామ మాజీ సర్పంచ్ బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయడోకెబాలకృష్ణగారిదశదినకర్మ కార్యక్రమంలో హర్యానా మాజీ గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ గారి తో కలిసి పాల్గొని,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, నివాళులు అర్పించిన భువనగిరి పార్లమెంటుBRSపార్టీ ఇంచార్జ్ శ్రీ క్యామ మల్లేష్ బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు గారు భువనగిరి పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు మాజీ ఎంపీపీ కేశపట్నం రమేష్ మాజీ సింగిల్ విండో చైర్మన్ బల్గూరి మధుసూదన్‌రెడ్డిమాజీఎంపీపీఅతికం లక్ష్మీనారాయణ అబ్బ గాని వెంకటేష్ బి ఆర్ఎస్ పార్టీ జిల్లా



నాయకులు ర్యాకల శ్రీనివాస్ కూనూర్ మాజీ సర్పంచ్ లు అంకర్ల మురళి చిందం మల్లికార్జున్ కటిక జంగయ్య పుట్ట వీరేశం రాసాల మల్లేష్ నోముల మహేందర్ రెడ్డి చిన్నం పాండు



ఎంపీటీసీలు రాసాల మల్లేష్ గ్రామ శాఖలు మరియు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం ,జూలై27 .2025

# సబ్సిడీ యూరియాను వ్యవసాయ పనులకు కాకుండా ఇతర పనులకు వాడితే క్రిమినల్ కేసులు: కలెక్టర్. ఎస్పీ. హెచ్చరిక

**జనసముద్రం న్యూస్ జూలై 27 నల్గొండ జిల్లా**

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్. వారు హైదరాబాద్ విజయవాడ రహదారిపై వెలిమినేడువద్ద ఉన్న యాడ్ బ్లూ. డిఈఎఫ్.సెల్ కౌంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఇక్కడ డీఈఎఫ్. లో కలుపుతున్న యూరియా ఎలా వస్తుందో పరిశీలించారు యూరియాఅక్రమవినియోగాన్నిఅరికట్టాలనిఆదేశించారు. సబ్సిడీ యూరియాను వ్యవసాయ పనులకు కాకుండా ఇతర పనులకు వాడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి. జిల్లా ఎస్పీ శరత్



చంద్ర పవర్ హెచ్చరించారు

# చింతగూడ గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా ప్రమాదకరంగా ఉన్న చెట్లు



**జనసముద్రం న్యూస్ జూలై 27 జన్నారం మండలం**

జులై 26 శనివారం మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోనిచింతగూడమెయిన్‌రోడ్‌నుండి గ్రామంలోకి వెళ్లే రహదారికి ఇరువైపులా ఉన్న చెట్లు ప్రమాదకరంగా ఉన్నాయి అవి భారీ వర్షాల కారణంగా రోడ్లపై నేలకొరుగుతున్నాయి అలాంటి చెట్లను ముందే గుర్తించి ప్రమాదాలకుగురికాకుండాగ్రామపంచాయతీఅధికారులు తొలగించాలని చింతగూడ గ్రామ ప్రజలు కోరుచున్నారు

# జాతీయ ఓబీసీ మహా సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే,శ్రీ,బీర్ల ఐలన్న

**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఆగస్టు 7న గోవాలో జరగబోయే అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహా సభను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలన్న ఓబీసీలకు పిలుపునిచ్చారని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు ఎరుకల వెంకటేష్ గౌడ్ తెలిపారు బీసీ సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి గారి ఆధ్వర్యంలో, శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులో గల న్యూ వివేరా హొటల్ లో, ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య గారి చేతులమీదుగా “చలో గోవా' ' గోడపత్రికలను విడుదల చేయడం జరిగిందని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో, బీసీ సంక్షేమ సంఘం ఆలేరు నియోజకవర్గం అధ్యక్షులు పేరపు రాములు, జిల్లా ఉపాధ్యక్షులు బొజ్జ సాంబేష్,భువనగిరి నియోజకవర్గం బీసీ సంఘం నాయకులు సాబన్నార వెంకటేష్,వలిగొండ



మండలం అధ్యక్షులు సాయిని యాదగిరి,యాదగిరిగుట్ట మండలం అధ్యక్షులు అశోక్ చారి,బీబీనగర్ మండల నాయకులు ధర్న బోయిన మైపాల్, బీసి కుల సంఘాల ముఖ్య నాయకులు,ఎరుకల హెమెందర్ గౌడ్,గుండ్లపల్లి భరత్ గౌడ్,బందరపు భిక్షపతి గౌడ్, ముక్కెర్ల మల్లేష్ యాదవ్,ఎనగండ్ల సుధాకర్ తదితర బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ముల్లి పావని జంగయ్య యాదవ్



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.27)జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ మున్సిపల్ పరిధి బాలాజీ నగర్ లో ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట శోభయాత్రలో పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పట్టణ పరిధి బాలాజీ నగర్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ చైర్మన్ బలరాం ముదిరాజ్ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున శ్రీ రేణుక అమ్మవారి విగ్రహం రాధాకృష్ణ మందిరం నుండి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకోని పట్టణ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలనికోరారు.ఈకార్యక్రమంలోవివిధహొదాలో నాయకులు,భక్తులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ విశ్వసనీయ నేతగా ప్రధాని మోడీ భాజపా ధార్మిక సెల్ రాష్ట్ర కన్వీనర్ అన్నావజ్జుల సూర్యప్రకాష్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 27**

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట, మండలం ప్రపంచ అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని నరేంద్ర మోడీ మొదటి స్థానంలో నిలిచినందుకు భాజాప ధార్మిక సెల్ రాష్ట్ర కన్వీనర్ అన్నావజ్జుల సూర్యప్రకాష్ హర్షం వ్యక్తం చేశారు.శనివారం ఆయన ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ మార్నింగ్ కన్సల్ట్ సంస్థ గ్లోబల్ లీడర్ ఈ ఏడాది జులై 4న చేపట్టిన సర్వేలో తన ఆదిక్యాన్ని నిలుపుకున్నారని ప్రధాని మోదీకి అత్యధిక శాతం మంది మద్దతు ప్రకటించడంలో ఏకంగా రేటింగ్ 75శాతం చేరాయన్నారు.సర్వేలో ప్రధాని నెంబర్ వన్ గా నిలవడంపై భారతీయులతో పాటు ప్రపంచవ్యాప్తంగా ప్రజల గౌరవ అభిమానాలు చూరగొన్న నేతగా ప్రధాని నిలిచినరని పేర్కొన్నారు. బలమైన నాయకత్వం గౌరవ అభిమానాలు పొందే నేత సారధ్యంలో భారత్ భద్రంగా ఉందని అన్నారు.





# మెటపల్లి క్లబ్ గురించి విచారణ

**కోరుట్ల నియోజకవర్గం: ప్రతినిధి జూలై 27 జన సముద్రం న్యూస్**

మెట్ పల్లి క్లబ్ గురించి విచారణ కొరకు డి సి ఓ డిస్ట్రిక్ట్ కోపరేటివ్ ఆఫీసర్ మనోజ్ కుమార్ సర్ గారు మెటపల్లి ఎంపిడిఓ ఆఫీస్ లో మెటపల్లి క్లబ్ వారసులు మరియు క్లబ్ బాడీ మెంబెర్స్ కి విచారణ సమావేశం ఏర్పాటు చేయగా క్లబ్ మెంబెర్స్ వారసులు సుమారు 30 మంది హాజరు కాగా క్లబ్ బాడీ మెంబెర్స్ కేవలం అధ్యక్షుడు ఒక్కడే హాజరు కావడం గమనార్హం,అందువల్ల సమావేశం తిరిగి మంగళవారం రోజున ఉదయం 10.00 గంటలకు వాయిదా వేయడం జరిగింది డి సి ఓ క్లబ్ బాడీ మెంబెర్స్ వారసులను అందరిని తిరిగి మంగళవారం క్లబ్ బాడీ మెంబర్స్ ని పూర్తి ఆడిటింగ్ డాకుమెంట్స్ తో హాజరు కావాలని తెలపడం జరిగింది,ఇరు వర్గాలు సహకరించినచో పూర్తి స్థాయి విచారణ చేపట్టి కలెక్టర్ నివేదిక అందించి సమస్య పరిష్కరిస్తాం అని తెలపడం జరిగింది, ఇట్టి సమావేశం లో మెటపల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం శాశ్వత సభ్యత్వ వారసులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా మాజీ పిఏసిఎస్ చైర్మన్ వాకిటి సంజీవరెడ్డి జన్మదిన వేడుకలు

**- అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం**
**- భువనగిరి అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**
**౦-మాజీ పిఏసిఎస్ చైర్మన్ వాకిటి సంజీవరెడ్డి**

**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.27) జనసముద్రం న్యూస్**

బీబీనగర్ మండల కేంద్రంలోని కొండమడుగు గ్రామానికి చెందిన బీబీనగర్ మాజీ పిఏసిఎస్ చైర్మన్,ప్రస్తుత డైరెక్టర్ వాకిటి సంజీవరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగానాయకులు,రైతులువారినిశాలువాల తోసత్కరించి,కేక్‌కట్‌చేయించి,జన్మదినశుభాకాంక్షలు తెలియజేసి,వారు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరుకున్నారు.సంజీవరెడ్డి పిఏసిఎస్ చైర్మన్ గా ఉన్న సమయంలో కానీ,ప్రస్తుతం డైరెక్టర్ గా ఉన్న సమయంలో కానీ రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ,రైతులు వరి కోతలు కోసిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వడ్లు లారీల ద్వారా రైస్ మిల్లులకు పంపే విషయంలో లారీల కొరత,గన్ని బ్యాగుల కొరత,వడ్లు రైస్ మిల్లులకు



పంపే విషయంలో ఆలస్యం జరిగితే తొందరగా స్పందించి,సంబంధిత ప్రభుత్వ అధికారులతో,రైస్ మిల్లర్లతో మాట్లాడి తమ సమస్యలను పరిష్కరించే వారని రైతులు అన్నారు.
ఈ సందర్భంగా వాకిటి సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రెండు లక్షల రైతురుణమాఫీ,మహిళలకుఉచితబస్సుప్రయాణం, 200యూనిట్లవరకుఉచితవిద్యుత్,రైతుభరోసా,నూతన రేషన్ కార్డుల పంపిణీ,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ షాపుల్లో దొడ్డు బియ్యం పంపిణీ చేయడం ద్వారా ప్రజలుతినలేకబియ్యంపక్కదారిపడుతున్నాయని, రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ వంటి సంక్షేమ



పథకాలను ప్రజలకు అందించి,ప్రజల కళ్ళల్లో సంతోషాన్ని చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డిలక్ష్యమని అన్నారు.అదేవిధంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతుందని,ఎమ్మెల్యేఎల్లవేళలా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందే విధంగా చొరవతీసుకుంటున్నారని,నియోజకవర్గం లోని గ్రామాలలో సిసి రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీలుమొదలగుఅభివృద్ధిపనులకు శంకుస్థాపనలు చేసి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు.

# కార్గిల్ అమరవీరులకు కాంగ్రెస్ సేవాదళ్ అధ్వర్యంలో ఘనంగా నివాళులు”

**- భారత సైనికులు తమ కుటుంబాలను పక్కనపెట్టి నిస్వార్థంగా మనకోసం ప్రాణాలను పణంగా పెట్టి సేవలందిస్తున్న సైనికులకు సెల్యూట్...**
**- బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్**

**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :**

కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా యుద్ధంలో ప్రాణాలుఅర్పించిన అమరులకు యాదాద్రి - భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి పట్టణంలోని రైతు బజార్ ఎదురుగా ఉన్న అమరవీరుల స్థూపం వద్ద రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్ ఘనంగా నివాళులర్పించిన
ఈ కార్యక్రమంలో బర్రె జహంగీర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో మాజీ మున్సిపల్ చైర్మన్ ఘనంగా ఇవాళ అర్పించి మాట్లాడుతూ. భారత భూభాగాన్ని ఆక్రమించాలనుకున్న పాక్ కుట్రలను మన ఆర్మీ పరాక్రమణాన్ని రుచి చూపించి ఆపరేషన్ విజయ్ పేరిట కార్గిల్ నుంచి యుద్ధ బేరి మోగించి శత్రు సేనలను తరిమి కొట్టింది ఈ కార్గిల్ పోరులో 527 మంది భారత సైనికులు ఈ కార్గిల్ యుద్ధంలో వీర



మరణం పొంది భారతదేశ పౌరసత్వాన్ని పాకిస్తాన్ కు భారత ఆర్మీ పరాక్రమాన్ని చూపించిన రోజు ఇది జరిగి శనివారంతో 26 ఏండ్లు పూర్తయ్యాయని సైనికులు చేసిన కృషిని కొనియాడారు.
ఈసందర్భంగాసైనికుల సేవలను గుర్తు చేసుకుంటూ భువనగిరి మున్సిపల్ పట్టణంలోని రైతు బజార్ ఎదురుగా ఉన్న అమరవీరుల స్థూపం వద్ద వారికి పుష్పాంజలి ఘటించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుబంధసంస్థలనాయకులతో కలిసి బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ పాల్గొని కార్గిల్ వీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో



రాష్ట్ర కార్యదర్శి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్, మాజీ కౌన్సిలర్ డివన్ చారి, భువనగిరి పట్టణ సేవాదళ్ అధ్యక్షులు డాకురి ప్రకాష్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు ఎనగండ్ల సుధాకర్ ఎస్సీ సెల్ కన్వీనర్, నాగారం శంకర్, మండల్ కాంగ్రెస్‌నాయకులు సిరికొండ శివకుమార్, బోనగిరి పట్టణ కాంగ్రెస్ నాయకులు సురేందర్ చిన్న,గోనె గోపి, ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు కుంచం రాజు, పడిగం శ్రీనివాస్, ముదిరాజ్ సంఘ నాయకులు సుదర్శన్ ఎండి జానీ కానుగంటి ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# అమాయకుల నడ్డి విరుస్తున్న వడ్డీ వ్యాపారస్థులపై చర్యలు తీసుకోవాలి డా. ఎండీ సహెరా భాను

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జూలై 27**

మహబూబాబాద్ జిల్లాలో కొంత మంది పెద్ద మనుషులుగాచెలామణిఅవుతూ ఆర్థిక అవసరాలున్న వ్యక్తులనుతెలుసుకొనివారిఅవసరాలను అవకాశంగా మలుచుకొని అక్రమంగా అధిక వడ్డీలకు అప్పుగా ఇచ్చి,వారి సంతకాలను ఫోర్జరీ చేయడమే గాక వారు తీసుకున్న డబ్బులకు అధిక మొత్తం ఇచ్చినట్లుగా బాకీ వ్రాసుకొని అప్పు తీసుకున్న వ్యక్తులనుతప్పుడు కేసులలో ఇరికించి వారి కుటుంబ సభ్యులను భయ భ్రాంతులకు గురిచేసి మళ్ళా వారి పైననే అక్రమ కేసులు పెట్టి వారిజీవితాలను చిన్నాభిన్నం చేస్తున్నారు. వారు బలవన్మణానికి గురిచేసే పరిస్థితులు కల్పిస్తున్నారు.



కావున ఇటువంటి సంఘటనలు నేషనల్ హ్యూమన్ రైట్ కమిషన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు బాధితుడు దరఖాస్తు ఇచ్చినందున మహబుబాబాద్ జిల్లాలో చాలా వరకు జరగుతున్నవని మా దృష్టికి వచ్చినందున, తక్షణమే పోలీస్ శాఖవారు ఇటువంటి వారిపై నిఘా పెట్టి భాదితులకు అండగా నిలిచి ఇటువంటు అక్రమార్కులకు శిక్షపడే విధంగా న్యాయ మూర్తులు చూడాలని వినియోగ దారులు పరిరక్షణ రాష్ట్రకమిటి మరియు మహబుబాబాద్ జిల్లా కమిటి ఈ విలేకరుల సమావేశంలో కోరడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు శ్రీమతి డా. ఎండి .సహేరా భాను అన్నారు.కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు భోజనపల్లి గోవిందమ్మ, జిల్లా అధ్యక్షుడు దొంత పురుషోత్తం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగిలి యాదగిరి, జిల్లా సెక్రెటరీ చెన్నూరి విజయలక్ష్మి, తమిర నిర్మలా రెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేట గ్రామం తుర్కా శ కుల సంక్షేమ సంఘం కమిటీ ఏర్పాటు



**( జనసముద్రం న్యూస్ జులై 27)**

జగిత్యాల జిల్లాలోని రాయికల్ మండలం కొత్తపేట గ్రామంలో రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాబ్ ఆదేశాల మేరకు జరిగిన సమావేశంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు షేక్ ఇమామ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా కమిటీ ఎన్నుకోవడం జరిగింది గ్రామ అధ్యక్షులు షేక్ లాల్ కరీం ఉపాధ్యక్షులు సయ్యద్ చాంద్ ప్రధాన కార్యదర్శి షేక్ కరీం ముఖ్య సలహాదారు సయ్యద్ హైదర్ కార్యదర్శి షేక్ హైమద్ కార్యవర్గ సభ్యులు షేక్ కరీం సయ్యద్ సలీం షేక్ హాసన్ సయ్యద్ సదుల్లా తదితర గ్రామ సభ్యులు పాల్గొన్నారు సమావేశంలో జిల్లా అధ్యక్షులు షేక్ ఇమామ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ మాట్లాడుతూ తుర్కాశకుల సంక్షేమ సంఘానికి గ్రామ కమిటీ నుంచి అందరు సభ్యులు కలిసికట్టుగా తుర్కాశకులం గుర్తించే వరకు అందరూ కృషి చేయాలని ఆదేశించారు అదేవిధంగా తుర్కాశ కులాన్ని గుర్తించి ప్రత్యేక బడ్జెట్ కేటాయించి బండ కొట్టే మిషన్లు జనరేటర్లు తదితర సామాగ్రి ప్రభుత్వం ఇచ్చే విధంగా అందరూ కృషి చేయాలని తమ తమ నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఎంపీలకు వినతి పత్రాలు అందించాలని సూచించారు రాష్ట్ర ప్రభుత్వం తుర్కాశ కులాన్ని గుర్తించి ప్రత్యేక నిధులు కేటాయించే వరకు అందరూ కలిసికట్టుగా కృషిచేయాలని మా తుర్కాశ కులస్తులు అందరూ తమతమగ్రామాల్లోమండలాల్లో జిల్లాల్లో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు గత 75 సంవత్సరాల నుండి స్వతంత్రం వచ్చినప్పటి నుండి ఏ ప్రభుత్వం వచ్చినా మా తుర్కాశ కులాన్ని గుర్తించలేదు ఎన్నికల సమయంలో ఓట్ల కొరకు వచ్చి అడగటమే కానీ ఏ నాయకులు కూడా మమ్ములను గుర్తించలేదు కనీసం ఇప్పటికైనా దయతలచి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి మమ్ములను ఆదుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగింది

# రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : గంగాధర ఎస్సై వంశీ క్రిష్ణ

**జనసముద్రం న్యూస్ జూలై 27 కరీంనగర్ జిల్లా గంగాధర**

గంగాధర మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా ప్రస్తుతం రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మరియు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ హెచ్చరికలను గమనిస్తూ అవసరమైతే తప్ప రోడ్డు ప్రయాణాలు చేయవద్దు మరియు ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలు, వరద ముంపునకు గురయ్యేరోడ్లు,వంతెనలు మీదుగా ప్రయాణించవద్దు. తెగిపడిన విద్యుత్ తీగలు, కరెంటు స్తంభాలు , ట్రాన్స్ఫార్మర్లకు దూరంగా ఉండండి వాటిని తాకవద్దు.ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే విద్యుత్ సిబ్బందికిలేదాపోలీసులకిసమాచారంతెలియజేయండి .ఎత్తయిన ప్రదేశాల్లో ఫోన్లో మాట్లాడడం, చెట్ల కింద ఉండడం లాంటివి చేయకండి. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించవద్దు. చేపలు పట్టడానికి కానీ ఇతర అవసరాల కోసం కానీ చెరువులు, బావులు, కుంటలు,కాలువలు వద్దకు వెళ్లరాదు. రైతులు వ్యవసాయ పనుల కోసం బావులు, పొలాల్లోకి వెళ్ళినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి, ముంపు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని గంగాధర ఎస్సై వంశీకృష్ణ గారు తెలియజేయడం జరిగింది.



## జగద్గురువు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ

### గిరిజన హక్కులకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం:-ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య





మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.27)జనసముద్రం న్యూస్

నారపల్లి కొర్రెముల గ్రామంలోని లక్ష్మీనగర్ కాలనీలో జగద్గురువు సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం రోజున భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమాన్ని ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,కమిషన్ సభ్యులు రమావత్ రాంబాబు నాయిక్ చేతుల మీదగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఎస్సీ,ఎస్టీ హక్కుల పరిరక్షణ కోసం అంకితభావంతో పని చేస్తోంది.

ఈ వర్గాలఅమాయకత్వాన్ని ఆసరాగాతీసుకుని హక్కులకు భంగం కలిగిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు.ఇప్పటికే అనేక మందిపై శిక్షలు విధించాం అని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం గిరిజనుల హక్కుల రక్షణకు కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.సంత్ సేవాలాల్ మహారాజ్గిరిజనసమాజానికిఆధ్యాత్మికపితామహుడు.భారతదేశవ్యాప్తగా బంజారాలు ఆయనను ఆరాధిస్తుంటారు.ఈ మహనీయుని ఆశీస్సులతో మనరాష్ట్రందేశంఅభివృద్ధిచెందాలనిఆకాంక్షిస్తున్నాను.సేవాలాల్ ఆశయాల కోసం స్థాపించిన సేవా ఎడ్యుకేషన్సొసైటీఆధ్వర్యంలోవిగ్రహంఆవిష్కరించడం గర్వకారణం అని ఆయన పేర్కొన్నారు.

కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్ మాట్లాడుతూ గిరిజనుల హక్కులకు భంగం కలిగించేందుకు ఎవరైనా యత్నిస్తే వదిలిపెట్టేది లేదు.చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం.గిరిజనుల సంక్షేమం కోసం ఎస్టీ కమిషన్ అండగా ఉంటుంది అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ హక్కుల పరిరక్షణ రాష్ట్ర అధ్యక్షులు రమణ,గిరిజన సంక్షేమ సంఘంరాష్ట్ర అధ్యక్షులు రాజు నాయక్, కోఆర్డినేటర్ శీను రాథోడ్ పాల్గొని మాట్లాడుతూ,నారపల్లి లక్ష్మీనగర్లో ప్లాట్ నం.5/ఎ యజమాని బానోతు లక్ష్మి హక్కులను భంగం కలిగించాలనే యత్నాలు జరుగుతున్నాయని తీవ్రంగా మండిపడ్డారు.ఇక్కడ గిరిజనులహక్కులకు ఆటంకం కలిగితే ఊరుకోము. ఇది హెచ్చరికగానే భావించాలి,అన్నారు.

ఈ కార్యక్రమంలో సురేష్ నాయక్,జోహార్లాల్ నాయక్,మహిళారాష్ట్రఅధ్యక్షురాలుస్వరూప,గుగులోతు సాలమ్మ,బానోతు బన్నీ,కురుషోత్ లక్ష్మి,లక్ష్మీ పరిణగ్,ఓయూజేఏసీఅధ్యక్షుడుజి.చంటినాయక్,బానోతు బుజ్జి,నరేష్,బీమ్లు నాయక్,బిచ్చు నాయక్, శ్రీశైలం,బహుజన ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ సుమన్,అధ్యక్షుడు రణం తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ ఘనంగా నిర్వహించిన సింగారం గ్రామస్తులు.

### దళితరత్న చెరుకుపల్లి గోపి ని వద్ది రవిచంద్ర మాజీ ఎమ్మెల్యే హరిప్రియ శాలువాతో సత్కరించారు.



జనసముద్రం న్యూస్ జులై 27

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం సింగారం గ్రామంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ ఘనంగా నిర్వహించారు.

వద్ది రవిచంద్ర రాజ్యసభ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ సాధించి పెట్టిన తెలంగాణ జాతిపిత దిష్టిబొమ్మను దగ్ధం చేయడం చాలాసిగ్గుచేటని కొంతమంది చిల్లర నాయకులు ఇలా ప్రవర్తించడం బాధాకరమైన విషయం ముందు రానున్నది బిఆర్ఎస్ అధికారంలోకి కచ్చితంగా వస్తుందని అన్నారు ఇలా చిల్లర రాజకీయాలు చేసే వారికి తగిన గుణపాఠం చెప్తామని అన్నారు.

ఉపముఖ్యమంత్రితాటికొండ రాజయ్య మాట్లాడుతూ పశువులు కాసుకునే కాపరి నుండి పసిపిల్లల డాక్టర్ అయ్యాను తెలంగాణ ఉద్యమం ప్రారంభించిన టైంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేకు రాజీనామా చేసి కెసిఆర్ గారితో తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తెలంగాణ సాధించుకున్నాం. ఆ తర్వాత నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి తెలంగాణలోనే ఉత్తమ డాక్టర్ అవార్డు పొందాను. అని మాట్లాడారు.

ఇల్లందు శాసనసభ్యులు హరిప్రియ నాయక్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ కు వెళ్ళిన నాయకులను మళ్ళీ తిరిగి పార్టీలకు రానిచ్చేది లేదని ఆ బాధ్యత హరిప్రియ నేను ఉన్నంతకాలం బాధ్యత తీసుకుంటాను అని మాట్లాడారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, రాజ్యసభ సభ్యులు శ్రీ వద్ది రవిచంద్ర,మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ ఆంగోత్ బిందు,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్,మురళి నాయక్ మాజీ సర్పంచ్ భానోత్ శ్రీను, మాజీ ఉపసర్పంచ్ రజిత,విగ్రహ ప్రతిష్ట దాత దళిత రత్న చెరుకుపల్లి గోపి,కుల పెద్దమనిషి వడ్లమూడి సూరయ్య,పల్లెపంగు శ్రీను, కస్తాల నవీన్, పుల్లూరి సుధాకర్,ఇరుప రామారావు, నాగయ్య,చింత సీతారాములు, పల్లె పొంగు శ్రీహరి మహేష్ అన్న యువసేన సభ్యులు, గ్రామ పెద్దలు మహిళలు, అంబేద్కర్ యువజన కమిటీ సభ్యులు మరియు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## జి.వో నెం 49 రద్దుకై జులై 28 న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాలో విద్యార్థులు

### పాల్గొనాలి: ఆదివాసీ విద్యార్థి సంఘం పిలుపు



ఖానాపూర్నియోజకవర్గం జనసముద్రంన్యూస్ జులై 27

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా లక్షలాది ఆదివాసీ ,గైరాదివాసీ ప్రజలను నిర్వాసితులను చేసేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన పులుల సంరక్షణ కేంద్రం జివో 49 ను రద్దు చేస్తూ తెలంగాణ కెబెనెట్ లో నిర్ణయం తీసుకోవాలని ఆదివాసీ విద్యార్థి సంఘం పక్షాన డిమాండ్ చేస్తున్నాము.ఇదే డిమాండ్ తో ఈ నెల 28 ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ ఎదుట “జివో 49 రద్దు పోరాట కమిటీ” , తుడుం దెబ్బ , ప్రజా సంఘాలు తలపెట్టిన ధర్నా ను జయప్రదం చేయాలని విద్యార్థి లోకానికి, ప్రజానికానికి విజ్ఞప్తి చేస్తున్నాము.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అధికారంలో రాక ముందు ఇంద్రవెల్లి దళిత గిరిజన దండోరా సభలో ఆదివాసీలకు అనేక హామిలిచ్చి నేడు హామీలు విస్మరించడమే కాకుండా ఆదివాసులను కనుమరుగు చేసే కుట్రలకు తెరతీశారు.

కేంద్రంలోని భాజాపా సర్కారు అడూగుజాడల్లో నడుస్తున్నారు.కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన భాజాపా సర్కారు దేశంలోని ఆదివాసీ తెగల నిర్మూలనకుపూనుకుంది.ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లో అభయారాణ్యాలు,నేషనల్పార్క్లు,టైగర్కారిడార్లు,టైగర్ జోన్లు, బహుళజాతి మైనింగ్ కంపెనీలు ఏర్పాటు చేస్తున్నారు.

రాజ్యాంగ విరుద్ధమైన కార్పోరేట్ మైనింగ్ కంపెనీలను వ్యతిరేకిస్తున్న సామాన్య ఆదివాసీ తెగలపై భద్రత బలగాలు,అర్ధ మిలటరీ బలగాలతో హత్యలకు పాల్పడుతున్నారు.ఇందులో భాగంగానే తెలంగాణలోని ఆసిపాబాద్ లో టైగర్ జోన్ ఏర్పాటు చేశారు.ఇక్కడి గోండు,కోయా,కొలాం తదితర ఆదివాసీ తెగల నిర్మూలనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకున్నాయి.

కార్పోరేట్ల కనుసన్నల్లోనే పులుల పెంపకం పేరుతో పథకరచన చేశారు.బిజెపి - కాంగ్రెస్ పార్టీలు రెండు దొందూ దొందే.ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న వీరిని ప్రజలు తిరస్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.తక్షణమే తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గం జి.వో నెం.49 ను శాశ్వతంగా రద్దు చేసి ఆదివాసీ ప్రాంతాల్లోవిద్య, వైద్య సదుపాయాలు అందించాలని డిమాండ్ చేస్తున్నాము.

ఉద్యమాభివంధనాలతో....

ఆదివాసీ విద్యార్థి సంఘం

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కమిటీ సిడాం జంగుదేవ్ రాష్ట్ర అధ్యక్షులు

అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు

మంగం దీపక్,పెందుర్ తుకారాం,

విద్యార్థి సంఘం నాయకులు పెందుర్ మోతిరాం, కుమ్ర జుగదిరావు, ఆత్రం శంకర్, పంద్ర ఓనిక్ రావు, పాల్గొన్నారు

## రైల్వే వంతెన నిర్మాణంలో ఇండ్లు కోల్పోతున్న బాధితులతో సమావేశం

### ప్రజలు పడుతున్న ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని కోర్టుకు వెళ్లిన వారు టీడిఆర్ తీసుకొని ప్రజలకు సహకరించాలి-మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్





మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా (జులై.27)జనసముద్రం న్యూస్

ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ రాజేష్ ఆధ్వర్యంలో రైల్వే వంతెన నిర్మాణం ఇండ్లు కోల్పోతున్న బాధితులకు టిడిఆర్ ఇప్పించేందుకు ఏర్పాటు సమావేశంలో పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,టిపిఓ రాజీవ్ రెడ్డి.ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ఘట్కేసర్ మునిసిపల్ పట్టణంలో నిర్మిస్తున్న రైల్వే వంతెన నిర్మాణంలో ఇండ్లు కోల్పోతున్న బాధితులకు టిడిఆర్ ఇప్పించి వారికీ న్యాయం జరిగిలా చూడలాని ఉందేశం మన కాంగ్రెస్ ప్రభుత్వనికి ఉందని,కావున పట్టణంలో బస్సుల రాకపోకలు లేక ప్రజలు పడుతున్న ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని కోర్టుకు వెళ్లిన వారు టిడిఆర్ తీసుకోని ప్రజలకు సహకరించాలని కోరుతూ,అదేవిధంగా 30 కోట్ల నిధులతో శివ రెడ్డి గూడా నుండి మాధవ రెడ్డి వంతెన వరకు నిర్మిస్తున్న 100 ఫీట్ల రోడ్డు విస్తరణ లో భాగంగా అధికారులు చెప్పిన విధంగా షాపుల ముందు ఫుట్ పత్ పైన ఉన్న షెడ్లు తొలగించుటకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరుతూ రానున్న రోజుల్లో ఘట్కేసర్ మునిసిపల్ పట్టణం అభివృద్ధిలోముందుకిసాగుతుందిఅని,రాంపల్లి,నాగారం మున్సిపల్ లో అక్కడి ప్రజలు సహకరిస్తున్న తీరు మనం దృష్టిలో పెట్టుకొని మన హెచ్ ఆర్ డి సిమరియు పట్టణ మునిసిపల్ అధికారులకు కూడా ప్రతి ఒక్కరు సంహరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్,డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు, మొయినార్టీ అధ్యక్షులు ఫరూక్,మహేష్,కొమ్మిడి ప్రసాద్ రెడ్డి,పలుగుల శ్రీకాంత్ రెడ్డి,కొమ్మిడి శివ ప్రదీప్ రెడ్డి,కొమ్మిడి సాయి,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్-చొప్పదండి హైవేపై రైల్వే గేట్ వద్ద ఓవర్ బ్రిడ్జి పనుల హస్తవ్యస్తం

### -వర్షం పడితే చాలు ట్రాఫిక్ జామ్ ప్రజల నరకయాతన



కరీంనగర్ జనసముద్రం న్యూస్ జూలై 27

కరీంనగర్ నుంచి చొప్పదండి వెళ్లే ప్రధాన రహదారిలోని రైల్వే గేట్ వద్ద గత మూడు సంవత్సరాలుగా ఓవర్ బ్రిడ్జి నిర్మాణం నత్తనడకన సాగుతోంది. పనుల నిర్వహణలో తీవ్ర అవ్యవస్థ, ట్రాఫిక్ నియంత్రణకు ఎటువంటి చర్యలు లేకపోవడంతో వాహనదారులు గంటల తరబడి ట్రాఫిక్లో ఇరుక్కుపోతున్నారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్డు దుర్దశకు లోనైంది. రహదారిలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో వాహనదారులకు ప్రయాణం భారంగా మారింది. ద్విచక్ర వాహనదారులు గుంతల్లో పడిపోతూ గాయాల పాలవుతుండగా, కార్లు, ఆటోలు వంకరగా తిరుగుతూ ప్రమాదాలకు కారణమవుతున్నాయి.

పాదచారులు మురికి నీటిలో నడవాల్సి వస్తుండటంతో తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు. నిర్మాణ సంస్థ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, పనులు వేగంగా పూర్తిచేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత భయానకంగా మారే అవకాశం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు. అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## అదుపుతప్పి చెట్టును ఢీకొన్న కారు,

జనసముద్రం న్యూస్, భీమారం జులై 27: మంచిర్యాల

చెన్నూరు జాతీయ రహదారి పై భీమారం పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం రోజున కారు అదుపుతప్పి చెట్టును ఢీకొన్న సంఘటనలో ఇద్దరికీ స్వల్ప గాయాలయ్యాయి, భీమారం ఎస్సై కె. శ్వేత మాట్లాడుతూ కారులో ప్రయాణిస్తున్న సంగోజి రామకృష్ణ, కట్ట శాంతి ప్రియకు స్వల్ప గాయాలైనట్టు తెలిపారు

## భీమారం మండల స్పెషల్ ఆఫీసర్ చత్రు నాయక్



జన సముద్రం న్యూస్, భీమారం జులై 27:

భీమారం మండలం స్పెషల్ ఆఫీసర్ గా మంచిర్యాల జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ చత్రు నాయక్ బాధ్యతలు శనివారం రోజున స్వీకరించారు, గతంలో భీమారం మండల స్పెషల్ ఆఫీసర్ గా విధులు నిర్వహించిన మంచిర్యాల జిల్లా వ్యవసాయ అధికారి కల్పన బదిలీ కావడంతో ఆమె స్థానంలో చత్రు నాయక్ బాధ్యతలు స్వీకరించారు,

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీ ఓ, పాల్గొన్నారు

## వంద శాతం పూర్తి చేసిన బూత్ ఇంచార్జ్ లకు, బూత్ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపిన మంజుల వెంకటేశ్వర్లు



జనసముద్రంన్యూస్, జూలై 27:

మాచర్ల పట్టణంలోని 60, 61, 74, 75, 90, 57 మొత్తంఆరుబూత్ ల పరిధిలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న “సుపరిపాలన లో తొలి అడుగు - ఇంటింటికి టీడీపీ” కార్యక్రమంలో భాగంగా వంద శాతం పూర్తి చేసిన బూత్ ఇంచార్జ్ లకు మరియు బూత్ నాయకులకు మరియు సహకరించిన కార్యకర్తలకు మాజీకౌన్సిలర్, 16వ నెంబర్ యూనిట్ ఇన్చార్జ్ మంజుల వెంకటేశ్వర్లు పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## బాధిత కుటుంబాలను స్వయంగా పరామర్శించిన ఎమ్మెల్యే.





జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 27 ద్వారకాతిరుమల మండల ప్రతినిధి.

గోపాలపురంమండలం వెల్లచింతలగూడెంలో శుక్రవారం రాత్రి జరిగిన గాలివాన బీభత్సం అక్కడి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగింది ఇంటి పైకప్పులు ఎగిరిపోవడం సుమరు 20 ఇళ్ళ పైకప్పులు ఎగిరిపోవడం విద్యుత్ స్తంభాలునేలకొరగడంపశు నష్టం వంటి అనేక సమస్యలు చోటుచేసుకున్నాయి శనివారం నాడు

బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే స్వయంగా పరామర్శించి, తక్షణ సహాయ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు ప్రభుత్వం బాధితుల పక్కనే నిలబడుతుందని, అన్ని రకాల సాయాన్ని అందిస్తామని వారికి భరోసా ఇచ్చారు.

ప్రతి ఒక్కరి సురక్షతకు ప్రాధాన్యత ఇస్తూ పునరుద్ధరణ పనులు వేగంగా కొనసాగేలా చూస్తాను అని ఇలాంటి విపత్తుల్లో ప్రజలకు అండగా నిలవడం నా బాధ్యతగా భావిస్తున్నాను అని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు.

## అరవీడు గ్రామం కొత్తపల్లెలో ప్రజలు, పార్టీ కార్యకర్తలతో మమేకమైన శ్రీకాంత్ రెడ్డి



గాలివీడు జనసముద్రం న్యూస్ జులై 27

గాలివీడు మండలంఅరవీడు గ్రామం కొత్తపల్లెలో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పర్యటించారు. ప్రజలు, పార్టీ కార్యకర్తలతో ఆయన మమేకమయ్యారు.

ఆత్మీయఅనురాగాలతోప్రజలను,కార్యకర్తలనుపేరుపేరునా పలకరించివారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

వైఎస్ఆర్ సిపి నాయకుడు రెడ్డెప్ప రెడ్డిని పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్సపొంది విశ్రాంతి పొందుచున్న కొత్తపల్లె కు చెందిన వైఎస్ఆర్ సిపి రైతు విభాగం నాయకుడు రెడ్డెప్ప రెడ్డి ని శ్రీకాంత్ రెడ్డిపరామర్శించిఆరోగ్యపరిస్థితులనడిగి తెలుసుకున్నారు. వైఎస్ఆర్ సిపి మండల కన్వీనర్ మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి రమేష్ రెడ్డి పెద్దఎత్తున కార్యకర్తలు, నాయకులు, యువత పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram